# ప్రజాశక్తి

సోమవారం 24 మార్చి 2025 | 8 పేజీలు





ప్రకాశం



బాపట్ల

## పెద్దగంజాంలో
# 1న సిఎం చంద్రబాబు పర్యటన

### ముఖ్య నేతలతో కాన్ఫరెన్స్‌లో ఎమ్మెల్యే ఏలూరి



**ప్రజాశక్తి-చినగంజాం, బాపట్ల జిల్లా**

ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ఏప్రిల్ ఒకటిన పర్చూరు నియో జకవర్గంలోని చిన్నగంజాం మండలం, పెదగం జాం గ్రామంలో పర్యటన ఖరారు అయినట్లు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు వెల్లడించారు. ఈ మేరకు సిఎం పర్యటనకు అవసరమైన ఏర్పా ట్లు చేపట్టే పనిలో నిమగ్నమయ్యారు. అం దులో భాగంగా టిడిపి ముఖ్య నేతలతో ఆది వారం టెలీకాన్ఫరెన్స్ నిర్వ హించారు. క్షేత్ర స్థాయి పరిశీలనకు సోమవారం మధ్యాహ్నం మూడు గంటల ప్రాంతంలో పెదగంజాంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, టిడిపి నేతలు, జనసేన, బిజెపి ముఖ్య నేతలతో కలసి పర్య టించేందుకు సిద్ధమయ్యారు. రెవెన్యూ, పోలీస్, వివిధ శాఖల ఉన్నతాధికారులతో సిఎం చంద్రబాబు పర్యటనపై చేపట్టాల్సిన అంశాలను పరిశీలించనున్నారు. చంద్రబాబు నాయుడు బహిరంగ సభ, పింఛన్ల పంపిణీ వంటి వివిధ కార్యక్రమాల అమలుకు పర్యవేక్షించనున్నారు.

**సిఎం పర్యటనను జయప్రదం చేయాలి**

ముఖ్యమంత్రి కార్యక్రమానికి ఎటువంటి ఆటంకం లేకుండా జయప్రదం చేయాలని అధికారు లకు కలెక్టర్ వెంకటమురళి దిశా నిర్దేశం చేశారు. ఆదివారం స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఆయన అధికారులతో సమా వేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి పర్యటన కు సంబంధించి అధికారులకు విధుల కేటా యింపులో జిల్లా రెవెన్యూ అధికారికి ఆయన సూచనలు జారీ చేశారు.సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, సిపిఓ శ్రీనివాసరావు, డిపిఓ ప్రభాకర్, డ్వామా పిడి విజయలక్ష్మి, డి ఆర్ డి ఎ పీడి పద్మ, బాపట్ల డిఎల్డివో విజయలక్ష్మి, బాపట్ల, చీరాల, రేపల్లె రెవెన్యూ డివిజన్ అధికారులు పాల్గొన్నారు.

## రాజ్యాంగానికి
# తూట్లు పొడుస్తున్నారు..

- లౌకిక స్ఫూర్తిని కాలరాస్తున్న పాలకులు
- దేశంలో 80 శాతం మీడియా బిజెపి అనుకూల కార్పొరేట్ల చేతుల్లోనే..
- దేశ సంపదను అదానీకి అప్పగిస్తున్న మోడీ
- సంయుక్త కిసాన్ మోర్చా రాష్ట్ర కన్వీనర్, మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు ధ్వజం



మాట్లాడుతున్న సంయుక్త కిసాన్ మోర్చా రాష్ట్ర కన్వీనర్ శోభనాద్రీశ్వరరావు

**ప్రజాశక్తి-ఒంగోలు సిటీ**

సుప్రీంకోర్టు జడ్జి మొదలు జిల్లా జడ్జి వరకు, రాష్ట్రపతి నుండి మున్సిపల్ కౌన్సిలర్ వరకు రాజ్యాంగంపై ప్రమాణం చేసి అధికారం చేపట్టిన మరుక్షణం రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారని సంయుక్త కిసాన్ మోర్చా రాష్ట్ర కన్వీనర్, వ్యవసాయ శాఖ మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు ధ్వజమెత్తారు. ఒం గోలులోని ఆచార్య రంగా భవన్ లో ఆదివారం ప్రకాశం జిల్లా అభివద్ధి వేదిక ఆధ్వర్యంలో 'భారత రాజ్యాంగం కనీస అవగాహన 'పై సద స్సు, విద్యార్థులకు- యువజనులకు 'రాజ్యాం గం సమాజానికి ఏమిచ్చింది' అనే అంశంపై వక్తృత్వ పోటీ కార్యక్రమం నిర్వహించారు. ప్రకాశం జిల్లా అభివృద్ధి వేదిక అధ్యక్షులు చుం డూరి రంగారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వడ్డే శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ భారత రాజ్యాంగం పట్ల విధేయులమై ఉంటామని, నమ్మకంతో ఉంటామని, విద్యుక్త ధర్మాన్ని పాటిస్తామని, భారత రాజ్యాంగాన్ని పరిరక్షిస్తా మని ప్రమాణం చేసి అధికారంలోకి వచ్చిన వారే దేశంలో భారత రాజ్యాంగం అమలు కాకుండా మోకాలడ్డుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాలకులే కులాలు, మతాలు, ప్రాంతాలు, వర్గాలు, వంటి వైరుధ్యాలు పెడుతున్నారని విమర్శించారు. భాషలు, సంస్కృతుల పేరుతో, పౌరసత్వం పేరుతో లౌకికస్ఫూర్తిని కాలరాస్తున్నట్లు దుయ్యబట్టారు. రాజ్యాంగం ప్రకారం రాష్ట్రాల హక్కులను అమలు చేయక ఫెడరల్ స్ఫూర్తికి విఘాతం కలిగిస్తున్నట్లు విమర్శించారు. వ్యవసాయం, మార్కెటింగ్ రాష్ట్రాల పరిధిలో ఉండగా, వారిని సంప్రదించకుండా కేంద్రం మూడు వ్యవసాయ చట్టాలను తేవడం, రైతాంగం ఉద్యమాల నేపథ్యంలో ఉత్తరప్రదేశ్ ఎన్నికలను గమనంలో ఉంచుకొని రైతుల న్యాయమైన డిమాండ్లను పరిశీలించి అమలు చేస్తామని రాతపూర్వకమైన హామీ ఇచ్చి, హామీలను అమలు చేయకపోగా దొడ్డి దారిలో నేషనల్ పాలసీ ఫ్రేమ్ వర్క్ ఆన్ అగ్రికల్చర్ మార్కెటింగ్ అనే కొత్త చట్టాన్ని తెచ్చారన్నారు.

ప్రకాశం జిల్లా అభివృద్ధి వేదిక అధ్యక్షులు చుండూరి రంగారావు మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు, రైతులు నష్టపోకుండా గత ప్రభుత్వాలు ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేసినట్లు ▶ 3లో



## పోలీస్ సిబ్బందికి ఇఫ్తార్ విందు

రంజాన్ ఉపవాసాల సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీసు కల్యాణ మండపంలో ఆదివారం ముస్లిం పోలీసు సిబ్బందికి ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఎస్పీ దామోదర్ హాజరై, ఇఫ్తార్ విందును స్వీకరించారు.

\- ప్రజాశక్తి, ఒంగోలు కలెక్టరేట్

## 12వ పిఆర్‌సి కమిషన్‌ను నియమించాలి

యుటిఎఫ్ డిమాండ్ ▲ 8లో

# బెట్టింగుల జోరు

- ఐపిఎల్ క్రికెట్‌పై విపరీతమైన ప్రచారం
- దీన్ని ఆసరాగా చేసుకొనే ఆన్‌లైన్‌లో కొందరు పంజా
- అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తున్న పోలీసు శాఖ



**ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో**

యువత ఐపిఎల్ క్రికెట్‌ను క్షణం తీరిక లేకుండా చూస్తున్నారు. టీవీల వద్దే గడుపు తున్నారు. పలు రకాల యాప్‌లతో సెల్‌ఫోన్ల లోనూ ఇప్పుడు ఇదే క్రీడలను వీక్షిస్తున్నారు. ఎక్కడ చూసినా యువత చేతిలో సెల్‌ఫోన్లలో క్రికెట్ చూస్తున్న దృశ్యాలే కనిపిస్తున్నాయి. ఈ పోటీలకు కొన్ని కార్పొరేట్ కంపెనీలు స్పాన్సర్ చేస్తున్నాయి. విపరీతమైన ప్రచారం చేస్తు న్నారు. శనివారం నుంచి ఆటలు మొదల య్యాయి. చదువుకునే యువత అంతా ఇప్పుడు దీనిపైనే దృష్టి సారించారు. ఇదే సమయంలో అసలు తెరచాటు మోసపూరిత క్రీడలు కూడా మొదలవుతున్నాయి. అదే బెట్టింగులు. ఇప్పుడు కొందరు దళారులు ఈ క్రీడలను ఆసరాగా తీసుకొని బెట్టింగులు నిర్వహిస్తున్నారు. వీటికి యువతతో పాటు క్రికెట్ అభిమానులు కూడా బలవుతారు. గతంలోనూ జరిగాయి. కొందరు రాజకీయ నేతలతో పాటు జూదం, క్యాసినో వంటి ఆటల పై మక్కువ ఉన్న వారంతా ఇప్పుడు ఈ క్రికె ట్‌తో పాటు ఇతర మార్గాలపై దృష్టి సారి స్తున్నారు. ఈ పాటికే కొందరు బెట్టింగు రాయుళ్లు తమ వ్యవహారాలు మొదలు పెట్టారని సమాచారం. గుట్టుగా సాగే ఈ క్రీడల్లో అమాయకులు బలైపోతుంటారు. రూ.లక్షలు.. రూ.కోట్లలో బెట్టింగులు జరుగు తుంటాయి. ఎక్కడో గదుల్లో కంప్యూటర్లు, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని ఈ బెట్టింగులు నిర్వహిస్తుంటారు. ఇందుకోసం పలు ప్రశ్నలు ఎంచుకుంటారు. ఏ జట్టు గెలుస్తుంది? ఏ జట్టు ఎన్ని రన్లు కొడుతుంది? అనే విషయాలతో పాటు ప్రతి ఓవర్‌పైనా బెట్టింగులు ఉంటాయని యువకులు చెబు తున్నారు. బౌలర్ వేసే ప్రతి బాలుకూ ఎన్ని రన్ను వస్తాయనే దానిపైనా బెట్టింగులుం టాయి. ఇలా ప్రతి సన్నివేశాన్ని బెట్టింగు లకు వినియోగించుకుని తెరచాటు ఇవి నడుస్తుంటాయి. ఈ మోసపూరిత ▶ 3లో

# విద్యుత్ సర్‌ఛార్జీలను రద్దు చేయాలి

- ఇంధన సర్దుబాటు ఛార్జీలను ప్రభుత్వమే భరించాలి..
- స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి
- విద్యుత్ సంస్కరణలను నిరసిస్తూ 28న ధర్నా
- సదస్సులో వక్తలు



మాట్లాడుతున్న ఏవి.పుల్లారావు

**ప్రజాశక్తి-ఒంగోలు సిటీ**

స్మార్ట్ మీటర్లు, సర్ ఛార్జీల పేరుతో ప్రజల సంపదను దోచుకొని అదానీ వంటి కార్పొ రేట్లకు కట్టబెట్టొద్దని పలువురు వక్తలు ప్రభు త్వానికి హితవు పలికారు. ప్రతిపక్షంలో ఉన్న ప్పుడు వ్యతిరేకించి, అధికారం చేపట్టాక ప్రజలపై పలు భారాలు మోపడం రాజకీయ పార్టీలకు సర్వసాధారణమయినట్లు విమర్శిం చారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక తీరుగా, అధికారం చేపట్టాక మరో రీతిగా వ్యవహరిస్తే ప్రజలు చూస్తూ సహించబోరని, తగిన సమయంలో, తగిన రీతిలో బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఆదివారం నాడు స్మార్ట్ మీటర్లు, కరెంటు సర్దుబాటు ఛార్జీల భారాన్ని వ్యతిరేకిస్తూ ఒంగోలు ఎల్బీజీ భవన్‌లో 'ఒంగోలు నగరాభివద్ధి కమిటీ' ఆధ్వ ర్యంలో సదస్సు నిర్వహించారు. ఒం గోలు నగరాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా గౌరవాధ్యక్షులు ఏవి పుల్లారావు మాట్లాడుతూ కరెం టు ఛార్జీలు పెంచబోమని, తగ్గిస్తా మని ఎన్నికలలో హామీ ఇచ్చిన టిడిపి కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.15,484 కోట్లు భారం మోపినట్లు పేర్కొన్నారు. సెకితో కుదుర్చుకున్న ఒప్పందం రద్దుపై ప్రభుత్వం ప్రజల్ని మభ్యపెడుతున్నట్లు ఆరోపించారు. 2000లో విద్యుత్ బోర్డును మూడు ముక్కలుగా చేసి సంస్కరణలు చేప ట్టిన ఇదే చంద్రబాబుకు ప్రజలు బుద్ధి చెప్పిన అంశాన్ని గుర్తు చేశారు. స్మార్ట్ మీటర్ల వల్ల ప్రజలకు ▶ 3లో



శ్మశాన వాటికను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కందుల

## శ్మశాన వాటిక ప్రారంభం

**ప్రజాశక్తి-మార్కాపురం**

మార్కాపురం మున్సిపాలిటీలోని బాపూజీ కాలనీ ప్రాంతంలో దళితులకు శ్మశాన వాటిక సమస్య ఉంది. ఇటీవల కాలంలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డికి ఆ ప్రాంతంలో శ్మశాన వాటిక అవసరమని విజ్ఞప్తి చేశారు. స్పందించిన ఎమ్మెల్యే కందుల ఆ ప్రాంతంలోని ప్రభుత్వ భూమిని గుర్తించాలని తహశీల్దారు కె చిరంజీవిని ఆదేశించారు. గుర్తించిన స్థలంలో శ్మశాన వాటికను ఏర్పాటు చేశారు. ఆ శ్మశాన వాటికను ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమంలో 27వ వార్డు కౌన్సిలర్ కశ్శెట్టి నగేష్‌కుమార్, టిడిపి నాయకులు దారివేముల బాబి తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెలాఖరు వరకే సాగర్ నీరు

**ప్రజాశక్తి-చీమకుర్తి**

రైతులకు మార్చి 31 వరకే సాగర్ నీరు విడుదలవుతుంది. రాష్ట్ర ప్రభుత్వం సాగర్ నీటిని ఈ నెలాఖరు వరకే రైతులకు అందించే విధంగా ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం పంట పొలాలకు, మంచినీటి చెరువులకు నీరు అందిస్తున్నట్లు సాగర్ అధికారులు తెలిపారు. రామతీర్థం రిజర్వాయర్లో దాదాపు 85 మీటర్ల నీటిమట్టం ఉంది. రిజర్వాయర్ నుంచి 200 క్యూసెక్కుల నీటిని కిందికి విడుదల చేస్తున్నారు. కాలువల కింద వరి కోతలు దాదాపు పూర్తికావచ్చాయి. ప్రస్తుతం ఆరుతడి పంటలు, పొగాకు లాంటి పంటలకు రైతులు నీళ్లు పెట్టుకుంటున్నారు. మంచినీటి చెరువులను సాగరు నీటితో దాదాపు నింపారు. తిరిగి మే నెలలో రిజర్వాయర్ నుంచి ఒంగోలు సమ్మర్ స్టోరేజీలు, రిజర్వాయర్ కింద ఉన్న చెరువులకు మంచినీటి కోసం నీరు విడుదలయ్యే అవకాశం ఉన్నట్టు సాగర్ ఎస్ఈ వరలక్ష్మి తెలిపారు.



మాట్లాడుతున్న వ్యవసాయ అధికారి శ్రీనివాసులు

## కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాశక్తి-మార్కాపురం**

మార్కాపురం వ్యవసాయ మార్కెట్ యార్డులో ఎపి మార్క్‌ఫెడ్–నాఫెడ్‌లు సంయుక్తంగా ఇటీవల ప్రారంభించిన కందులు, శనగలు కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు ఆదివారం విజ్ఞప్తి చేశారు. కందులు, శనగలను బయట దళారుల వద్ద అమ్మకాలు జరిపి నష్టపోకూడదనే ఉద్దేశంతో ఇక్కడే కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం కల్పించిన గిట్టుబాటు ధరలు పొందాలన్నారు. కందులు ఒక క్వింటా రూ.7,550కి, శనగలు క్వింటా రూ.5,650కి కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు.

---

ప్రకటన
**మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, అద్దంకి**
**O.S.No: 45/2010**

**Between :**
ఓరుగంటి రాఘవరెడ్డి, (డైడ్) & 6 అదర్స్ ..వాదులు
**And**
భీమనాదం వెంకటరెడ్డి (డైడ్) & 14 అదర్స్
...ప్రతివాదులు

**To**
1) పాకనాటి సుభాషిణి, (D5), W/o. హనుమారెడ్డి
2) భీమనాదం వెంకట నరసమ్మ (D7)
W/o. హనుమారెడ్డి (లేటు)
1&2 R/o కొండమూరు (గ్రామం),
జె. పంగులూరు (మండలం), అద్దంకి (డిఎంసి)
బాపట్ల జిల్లా.

పై నంబరు వాదులు మీకు ఎన్నిసార్లు దావా సమన్లు పంపిననూ తీసుకోకుండా ఇబ్బంది కలుగ చేయుచున్నందున మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా దావా సమన్లు జారీ అగునట్లుగా పైకోర్టు వారు ఉత్తర్వులు దయ చేసినారు. మీకు ఏమైనా అభ్యంతరములు ఉన్న ఎడల తేది: 27/3/2025దిన ఉదయం 10.30 గంటలకు మీరు గానీ, మీ తరపు వకీలు గానీ పై కోర్టులో హాజరై తెలుపుకొనవలెను. లేనియెడల నీ పరోక్షమందు విచారించబడునని తెలుసుకొనేది.

వాయిదా తేది 27.3.2025
అద్దంకి — **ఇట్లు**
తేది: 23.3.25 — **నాదెండ్ల హరిబాబు**
**వాది తరుపు న్యాయవాది**

---

ప్రకటన
**మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, అద్దంకి**
**O.S.No: 45/2010**

**Between :**
ఓరుగంటి రాఘవరెడ్డి, (డైడ్) & 6 అదర్స్ ..వాదులు
**And**
భీమనాదం వెంకటరెడ్డి (డైడ్) & 14 అదర్స్
...ప్రతివాదులు

**To**
1) సుంకర సత్యవతి, (D14), W/o. సుబ్బారెడ్డి
2) దాకా అంజమ్మ (D15),
W/o లేటు వీరారెడ్డి(లేటు)
1&2 R/o. జమ్మలమడక (గ్రామం),
ముండ్లమూరు (మండలం), దరిశి (డిఎంసి),
ప్రకాశం జిల్లా.

పై నంబరు వాదులు మీకు ఎన్నిసార్లు దావా సమన్లు పంపిననూ తీసుకోకుండా ఇబ్బంది కలుగ చేయుచున్నందున మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా దావా సమన్లు జారీ అగునట్లుగా పైకోర్టు వారు ఉత్తర్వులు దయ చేసినారు. మీకు ఏమైనా అభ్యంతరములు ఉన్న ఎడల తేది: 27/3/2025దిన ఉదయం 10.30 గంటలకు మీరు గానీ, మీ తరపు వకీలు గానీ పై కోర్టులో హాజరై తెలుపుకొనవలెను. లేనియెడల నీ పరోక్షమందు విచారించబడునని తెలుసుకొనేది.

వాయిదా తేది 27.3.2025
అద్దంకి — **ఇట్లు**
తేది: 23.3.25 — **నాదెండ్ల హరిబాబు**
**వాది తరుపు న్యాయవాది**

---

**మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**
**O.S.NO 371/2024**

గోపిరెడ్డి చంద్రశేఖర రెడ్డి ...వాది
**యెదరి**
గుమ్మా పులిరాజు ...ప్రతివాది

**To**
**ప్రతివాది చిరునామా**
గుమ్మా పులిరాజు, తండ్రి పుల్లయ్య,
అక్కపల్లి గ్రామం, చోళ్లవీడు మజరా,
రాచర్ల మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలో మీపై దావా పరిహారం కొరకు దావా దాఖలు చేసి యున్నందున, మీకు సమను నిమిత్తము 01-04-2025 తేదికి వాయిదా వేసియున్నారు. కనుక తేదీ: 01-04-2025 ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా కానీ, మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో సంజాయిషీ చెప్పుకోవలసియున్నది. లేని యెడల మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడును.

**// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //**
వాయిదా తేదీ: 01-04-2025

**ఇట్లు**
**కాకునూరి హిమశేఖరరెడ్డి,**
**వాది పరం న్యాయవాది,**
**గిద్దలూరు, ప్రకాశం జిల్లా.**

---

**మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**
**O.S.NO. 372/2024**

గోపిరెడ్డి చంద్రశేఖర రెడ్డి ...వాది
**యెదరి**
గుమ్మా పులిరాజు ...ప్రతివాది

**To**
**ప్రతివాది చిరునామా**
గుమ్మా పులిరాజు తండ్రి పుల్లయ్య,
అక్కపల్లి గ్రామం, చోళ్లవీడు మజరా,
రాచర్ల మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలో మీపై దావా పరిహారం కొరకు దావా దాఖలు చేసి యున్నందున, మీకు సమను నిమిత్తము 25-03-2025 తేదికి వాయిదా వేసియున్నారు. కనుక తేదీ 25-03-2025 ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా కానీ, మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో సంజాయిషీ చెప్పుకోవలసియున్నది. లేని యెడల మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడును.

**// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //**
వాయిదా తేదీ: 25-03-2025

**ఇట్లు**
**కాకునూరి హిమశేఖరరెడ్డి,**
**వాది పరం న్యాయవాది,**
**గిద్దలూరు, ప్రకాశం జిల్లా.**

---

### టెండరు ప్రకటన
### గ్రామ పంచాయితీ కార్యాలయము – బోడపాడు

**ఆర్.ఓ.సి.నెం. 3/2025** — **తేది: 16.03.2025**

బాపట్ల జిల్లా, అమృతలూరు మండలం, బోడపాడు గ్రామపంచాయితీకి ఈ దిగువ తెలిపిన షెడ్యూలులో చూపిన సామానులు సరఫరా చేయుటకు / మనుషుల సర్వీసు కొరకు సీల్డ్ టెండర్లు గ్రామ పంచాయితీ కార్యాలయంలో కార్యదర్శి గారిచే లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని ది. 26.03.2025 తేది మధ్యాహ్నం 03-00 గంటల వరకు స్వీకరించబడి అదేరోజు మధ్యాహ్నం 03-30 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరవబడును. టెండర్లు దాఖలు చేయువారు షెడ్యూలులో తెలిపిన ధరావత్తు చెల్లించిన రసీదును జతపరచి టెండరు దాఖలు చేయవలెను. ధరావత్తు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును. ఏ కారణము తెలుపకనే టెండర్లు వాయిదా వేయుటకు లేదా మార్పులు చేయుటకు కార్యదర్శి గారికి పూర్తి అధికారము కలదు. ఇతర వివరములకు కార్యాలయ పనివేళల యందు సంప్రదించవచ్చును.

**షెడ్యూలు**

| వ.నెం. | వివరములు | ధరావత్తు (రూ.) |
|---|---|---|
| 1. | 2025-26 సం.నకు పంచాయితీకి అవసరమగు ప్రజారోగ్య సామానులు సరఫరా చేయుట | 200.00 |
| 2. | 2025-26 సం.నకు పంచాయితీకి అవసరమగు పీడబ్ల్యూఎస్ స్కీము సామానులు సరఫరా చేయుట | 100.00 |
| 3. | 2025-26 సం.నకు పంచాయితీకి అవసరమగు ఎలక్ట్రికల్ సామానులు సరఫరా చేయుట | 100.00 |
| 4. | 2025-26 సం.నకు టెండరు పద్ధతిపై ఎలక్ట్రీషియన్ పోస్టు (1) మనిషి సర్వీసు కొరకు (01-04-2025 నుండి 31-03-2026 వరకు) | 100.00 |

స్థలం: బోడపాడు — **(సం/-) బి. ఎం. భాగ్యరాజు**
తేది: 16-03-2025 — **పంచాయితీ కార్యదర్శి**
**గ్రామ పంచాయితీ – బోడపాడు**

---

ప్రకటన
**మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, అద్దంకి**
**O. S. No: 45/2010**

**Between :**
ఓరుగంటి రాఘవరెడ్డి, (డైడ్) & 6 అదర్స్ ..వాదులు
**And**
భీమనాదం వెంకటరెడ్డి (డైడ్) & 14 అదర్స్
...ప్రతివాదులు

**To**
కలికి స్రవంతి (D 10), W/o. నరసింహారెడ్డి,
కొరిశపాడు గ్రామం & మండలం, బాపట్ల జిల్లా.

పై నంబరు వాదులు మీకు ఎన్నిసార్లు దావా సమన్లు పంపిననూ తీసుకోకుండా ఇబ్బంది కలుగ చేయుచున్నందున మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా దావా సమన్లు జారీ అగునట్లుగా పైకోర్టు వారు ఉత్తర్వులు దయ చేసినారు. మీకు ఏమైనా అభ్యంతరములు ఉన్న ఎడల తేది: 27/3/2025దిన ఉదయం 10.30 గంటలకు మీరు గానీ, మీ తరపు వకీలు గానీ పై కోర్టులో హాజరై తెలుపుకొనవలెను. లేనియెడల నీ పరోక్షమందు విచారించబడునని తెలుసుకొనేది.

వాయిదా తేది 27.3.2025
అద్దంకి — **ఇట్లు**
తేది: 23.3.25 — **నాదెండ్ల హరిబాబు**
**వాది తరుపు న్యాయవాది**

---

**(Order 21 Rule 34 Notice)**
**మహారాజశ్రీ ఒంగోలు 1వ అదనపుజిల్లా జడ్జి వారి కోర్టులో**
**EP.No. 21/2024 OS.No.58/2016**

యాదాల పాపారావు ...DHR
**And**
షేక్ మీరా సాహెబ్ వగైరా ...JDRs

**To,**
**JDR. No. 1**
షేక్ మీరా సాహెబ్, S/o. ఖాసిం
R/o D.No. 2-377(4/1),
పాపా రైస్ మిల్ వెనక, ఒంగోలు,

పై నెంబరు EP, DHR నీ మీద మరియు మరొకరి మీద OS.No. 58/2016 నెంబరున డిగ్రీ కాబడిన షరతులు ప్రకారం EP షెడ్యూల్ ఆస్తిని DHR పేరున రిజిస్టర్ చేయించి మరియు డెలివరీ యిప్పించమని పై నెంబరు EP దాఖలు చేయగా మీ నోటీసు నిమిత్తం తేది: 02.04.2025కి వాయిదా అయి ఉన్నది. సదరు విషయంపై మీకు ఎలాంటి ఆక్షేపణలు ఉన్న ఎడల సదురు తేదీ ఉదయం 10:30 గంటలకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనేది, లేనియెడల మీపరోక్షమందు విచారించి తీర్మానిం చబడునని ఇందుమూలముగా తెలియచేయడమైనది.

వాయిదా తేదీ: 02.04.2025
ఒంగోలు — **ఇట్లు**
23.03.2025 — **ఇనకొల్లు వేంకటేశ్వర్లు**
**చక్కా బాల చెన్నయ్య**
**న్యాయవాదులు, ఒంగోలు**

---

### టెండరు ప్రకటన
### గ్రామ పంచాయితీ కార్యాలయము – యలవర్రు

**ఆర్.ఓ.సి.నెం. 1/2025** — **తేది: 16.03.2025**

బాపట్ల జిల్లా, అమృతలూరు మండలం, యలవర్రు గ్రామపంచాయితీకి ఈ దిగువ తెలిపిన షెడ్యూలులో చూపిన సామానులు సరఫరా చేయుటకు / మనుషుల సర్వీసు కొరకు సీల్డ్ టెండర్లు గ్రామ పంచాయితీ కార్యాలయంలో కార్యదర్శి గారిచే లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని ది. 27.03.2025 తేది మధ్యాహ్నం 03-00 గంటల వరకు స్వీకరించబడి అదేరోజు మధ్యాహ్నం 03-30 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరవబడును. టెండర్లు దాఖలు చేయువారు షెడ్యూలులో తెలిపిన ధరావత్తు చెల్లించిన రసీదును జతపరచి టెండరు దాఖలు చేయవలెను. ధరావత్తు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును. ఏ కారణము తెలుపకనే టెండర్లు వాయిదా వేయుటకు లేదా మార్పులు చేయుటకు కార్యదర్శి గారికి పూర్తి అధికారము కలదు. ఇతర వివరములకు కార్యాలయ పనివేళల యందు సంప్రదించవచ్చును.

**షెడ్యూలు**

| వ.నెం. | వివరములు | ధరావత్తు (రూ.) |
|---|---|---|
| 1. | 2025-26 సం.నకు పంచాయితీకి అవసరమగు ప్రజారోగ్య సామానులు సరఫరా చేయుట | 200.00 |
| 2. | 2025-26 సం.నకు పంచాయితీకి అవసరమగు పీడబ్ల్యూఎస్ స్కీము సామానులు సరఫరా చేయుట | 200.00 |
| 3. | 2025-26 సం.నకు టెండరు పద్ధతిపై స్వీపర్ పోస్టు (1) మనుషుల సర్వీసు కొరకు (01-04-2025 నుండి 31-03-2026 వరకు) | 100.00 |
| 4. | 2025-26 సం.నకు టెండరు పద్ధతిపై పంపు హౌస్ ఆపరేటర్ పోస్టు (1) మనుషుల సర్వీసు కొరకు (01-04-2025 నుండి 31-03-2026 వరకు) | 100.00 |

స్థలం: యలవర్రు — **(సం/-) బి. మురళి కృష్ణ**
తేది: 16-03-2025 — **పంచాయితీ కార్యదర్శి**
**గ్రామ పంచాయితీ – యలవర్రు**

---

### టెండరు ప్రకటన
### గ్రామ పంచాయితీ కార్యాలయము – ప్యాపర్రు

**ఆర్.ఓ.సి.నెం. 1/2025** — **తేది: 16.03.2025**

బాపట్ల జిల్లా, అమృతలూరు మండలం, ప్యాపర్రు గ్రామపంచాయితీకి ఈ దిగువ తెలిపిన షెడ్యూలులో చూపిన సామానులు సరఫరా చేయుటకు / మనుషుల సర్వీసు కొరకు సీల్డ్ టెండర్లు గ్రామ పంచాయితీ కార్యాలయంలో కార్యదర్శి గారిచే లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని ది. 26.03.2025 తేది మధ్యాహ్నం 03-00 గంటల వరకు స్వీకరించబడి అదేరోజు మధ్యాహ్నం 03-30 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరవబడును. టెండర్లు దాఖలు చేయువారు షెడ్యూలులో తెలిపిన ధరావత్తు చెల్లించిన రసీదును జతపరచి టెండరు దాఖలు చేయవలెను. ధరావత్తు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును. ఏ కారణము తెలుపకనే టెండర్లు వాయిదా వేయుటకు లేదా మార్పులు చేయుటకు కార్యదర్శి గారికి పూర్తి అధికారము కలదు. ఇతర వివరములకు కార్యాలయ పనివేళల యందు సంప్రదించవచ్చును.

**షెడ్యూలు**

| వ.నెం. | వివరములు | ధరావత్తు (రూ.) |
|---|---|---|
| 1. | 2025-26 సం.నకు పంచాయితీకి అవసరమగు ప్రజారోగ్య సామానులు సరఫరా చేయుట | 200.00 |
| 2. | 2025-26 సం.నకు పంచాయితీకి అవసరమగు పీడబ్ల్యూఎస్ స్కీము సామానులు సరఫరా చేయుట | 200.00 |
| 3. | 2025-26 సం.నకు టెండరు పద్ధతిపై స్వీపర్ పోస్టు (1) మనిషి సర్వీసు కొరకు (01-04-2025 నుండి 31-03-2026 వరకు) | 100.00 |
| 4. | 2025-26 సం.నకు టెండరు పద్ధతిపై పంపు హౌస్ ఆపరేటర్ పోస్టులు (2) మనుషుల సర్వీసు కొరకు (01-04-2025 నుండి 31-03-2026 వరకు) | ఒక్కొక్క పోస్టుకు 100.00 |
| 5. | 2025-26 సం.నకు టెండరు పద్ధతిపై ఎలక్ట్రీషియన్ పోస్టు (1) మనిషి సర్వీసు కొరకు (01-04-2025 నుండి 31-03-2026 వరకు) | 100.00 |

స్థలం: ప్యాపర్రు — **(సం/-) బి. మురళి కృష్ణ**
తేది: 16-03-2025 — **పంచాయితీ కార్యదర్శి**
**గ్రామ పంచాయితీ – ప్యాపర్రు**

## సర్పంచి కుమారుడిపై దాడి

**ప్రజాశక్తి-మార్కాపురం**

మార్కాపురం మండలంలోని రాయవరం గ్రామ సర్పంచి కేసారపు భాగ్యమ్మ కుమారుడు పిచ్చయ్యపై గుర్తు తెలియని వ్యక్తులు ఆదివారం సాయంత్రం దాడికి పాల్పడ్డారు. వివాహిత మహిళను తరచూ పిచ్చయ్య వేధిస్తుండే వాడని, ఈ వేధింపులు భరించలేని ఆ మహిళ కుటుంబ సభ్యులకు చెప్పడంతో ఈ దాడి జరిగిందని తెలిసింది. గతంలో కూడా పిచ్చయ్యను హెచ్చరించినా తన పద్ధతి మార్చుకోకపోవడంతో దాడికి దారి తీసిందనేది సమాచారం. పిచ్చయ్య ప్రస్తుతం వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు.

## విద్యుత్ సర్‌ఛార్జీలను రద్దు చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

భారంగానూ ఆదాని కంపెనీలకు లాభం చేకూర్చే విధంగా గత ప్రభుత్వం చేసుకున్న చీకటి ఒప్పందాన్ని ఈ ప్రభుత్వం అమలు ప్రయత్నాలను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యుత్ సంస్కరణల కారణంగా 25 ఏళ్ళలో లక్ష కోట్ల రూపాయలు అదనపుభారం ప్రజలపై పడుతోందన్నారు. కంపెనీలకు లాభాలు చేకూర్చేలా ప్రజలపై భారాలు మోపేలా ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నట్లు దుయ్యబట్టారు. విద్యుత్ చార్జీలు పంపుపై చేపట్టిన ప్రజాభిప్రాయ సేకరణను ప్రభుత్వం గౌరవించడం లేదని ఆరోపించారు. ప్రభుత్వం కంపెనీలకు మధ్యవర్తిత్వం వహించేదిలా వ్యవహరిస్తుందని ఆరోపించారు. పెంచిన ట్రూ అప్ చార్జీలు, సర్దుబాటు చార్జీలు రద్దు చేయాలని, ఇంధన సర్దుబాటు చార్జీలను ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. గతంలో సంస్కరణలు చేపట్టిన ప్రభుత్వాలు పదేళ్లుగా విద్యుత్ జోలికి వెళ్లేందుకు సాహసం చేయలేదని ఈ సందర్భంగా గుర్తుకు తెచ్చారు. స్మార్ట్ మీటర్లు ఏర్పాటు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. స్మార్ట్ మీటర్లు, పెంచిన విద్యుత్ ఛార్జీలకు వ్యతిరేకంగా విద్యుత్ వినియోగదారులు అందరూ ఐక్యమై పోరాడాలని సదస్సు పిలుపునిస్తుందన్నారు. ఈ భారాలకు వ్యతిరేకంగా ఈ నెల 28న కరెంట్ ఆఫీస్ వద్ద నిర్వహించే నిరసన కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సదస్సులో ఒంగోలు నగరాభివద్ధి కమిటీ ప్రధాన కార్యదర్శి టి.భక్తసింగ్‌రాజు, కోశాధికారి బి.ముసలారెడ్డి, దామా శ్రీనివాసులు, పౌరసంఘాల సమాఖ్య కన్వీనర్ జి.రమేష్, ఐఎల్‌పి పార్టీ రాష్ట్ర నాయకులు దాసరి సుందరం, మెడికల్ షాప్స్ అసోసియేషన్ నాయకులు వేమూరి సుబ్బారావు, రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి జి శేషయ్య, అధ్యక్షులు సిహెచ్ రాంబాబు, ఆర్.ఎం.పి వైద్యుల సంఘం జిల్లా నాయకులు మాలకొండయ్య, ఐద్వా నగర కార్యదర్శి జి ఆదిలక్ష్మి, ప్రజానాట్యమండలి నగర కార్యదర్శి ఎస్ ఇంద్రజ్యోతి మాట్లాడారు. కార్యక్రమంలో ఒంగోలు నగర అభివద్ధి కమిటీ నాయకులు అబ్బూరి లక్ష్మీనారాయణ, సిఐటియు నగర నాయకులు తంబి శ్రీనివాసులు, ఎస్‌డి హుస్సేన్, మాలకొండయ్య పాల్గొన్నారు.

## బెట్టింగుల జోరు

(మొదటిపేజీ తరువాయి)

క్రీడల్లో కొందరికి డబ్బులు వస్తాయి. కొందరికి జేబులు ఖాళీ అవుతాయి. సెల్‌ఫోన్ల బ్యాంకు అకౌంట్లను లింకు చేస్తారు. ఆటోమేటిక్‌గానే డబ్బులు పోవడం గానీ, రావడం గానీ జరుగుతాయి. వీటి వలలో ఇప్పుడు క్రికెట్ అభిమానుల్లో ఎంతో కొంతమంది పడతారని భావిస్తున్నారు. గతంలో ఐపిఎల్ పోటీలతో పాటు పలు సందర్భాల్లో క్రీడలను ఆసరాగా చేసుకొని బెట్టింగులు నిర్వహించే వాళ్లను పోలీసులు అరెస్టులూ చేశారు. ఇప్పుడూ ఇదే జరుగుతుందనే అంచనాలో పోలీసుశాఖ ఉంది. బెట్టింగులు నిర్వహించే వారి పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేస్తున్నారు. వీటిని ఎంత మంది గుర్తించి వాటి బారిన పడకుండా ఉంటారో చూడాలి. బెట్టింగుల్లో ఆస్తులు పోగొట్టుకొని వీధినపడ్డ కుటుంబాలూ ఉన్నాయి. ఇప్పుడు ఆన్‌లైన్‌లో పలు రకాల మోసాలు జరుగుతున్నాయి. మనకు తెలియకుండానే బ్యాంకు ఖాతాల్లో సొమ్ము మాయమవుతోంది. ఏదేమైనా బెట్టింగుల పట్ల ఆకర్షణకు గురైతే అంతే.. అత్యాశకు పోకుండా ఉండాలి. క్రికెట్‌ను కేవలం ఆటగానే చూడాలి. క్రీడల స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరిస్తే జీవితాలే నాశనమవుతాయని యువత గుర్తించాలి.

# ఆరోగ్యంపై దృష్టి పెట్టాలి

**రిటైర్డ్ డిఫెన్స్ ఇంజనీర్ లలిత ప్రసాద్**



మాట్లాడుతున్న లలిత ప్రసాద్

**ప్రజాశక్తి-రేపల్లె**

ధ్యాన శక్తితో సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని రిటైర్డ్ డిఫెన్స్ ఇంజనీర్ ఎస్.లలిత ప్రసాద్ అన్నారు. ది స్పిరిచ్యువల్ సొసైటీస్ సహకారంతో పట్టణంలోని తటవర్తి రామ్మోహనరావు కల్యాణ మండపంలో ఆదివారం నిర్వహించిన అఖండ ధ్యాన శిక్షణా జ్ఞాన బోధ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో నిద్రలేచినది మొదలు ఉరుకులు, పరుగుల జీవనం, అభద్రతా భావం, కనీసం తమ ఆరోగ్యంపై దృష్టి మరల్చలేని పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ప్రతి ఒక్కరూ తమ జీవిత పోరాటంలో మానసిక, శారీరక రుగ్మతలు పొందుతూ మనోవేధనకు గురవుతున్నారన్నారు. నిత్యం కొంత సమయాన్ని ధ్యానం చేయటంతో మానసికంగా, శారీరకంగా ఆరోగ్యం చేకూరుతుందన్నారు. మానసిక ప్రశాంతతో పాటు ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుదల, ఆత్మస్థైర్యం వంటివి పొందవచ్చన్నారు. ఎవరి వయస్సు ఎంత ఉంటుందో కనీసం అన్ని నిమిషాలు తప్పనిసరిగా రోజుకు రెండు పర్యాయాలు ధ్యానం చేయటాన్ని అలవాటు చేసుకోవాలన్నారు. తమతో పాటు తమతో ఉండే వారు సైతం ధ్యానం చేసి సంపూర్ణ ఆరోగ్యం పొందేలా బాధ్యత తీసుకోవాలన్నారు. 41రోజుల పాటు నిర్వహిస్తున్న ధ్యాన శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నిర్వహకురాలు బందురు లక్ష్మి, సభ్యులు మంజుల, నీలిమ, నిరంజన్, ప్రసన్నాంజనేయులు, వెంకటలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## అంజుమన్ కమిటీ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా అందజేత

**ప్రజాశక్తి-బాపట్ల**



పేష్మాం, మౌజన్లతో నిర్వాహకులు

అంజుమన్ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని అన్ని మసీదుల పేస్మామ్, మౌజన్లలకు రంజాన్ తోఫా అందించడం జరిగిందని అంజుమన్ కమిటీ అధ్యక్షులు అబ్దుల్ రహీం జానీ తెలిపారు. స్థానిక పాత బస్టాండ్ సెంటర్లోని అంజుమన్ మసీదు ప్రాంగణంలో ఆదివారం రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు రహీమ్ జానీ మాట్లాడుతూ అంజుమన్ సంస్థ పట్టణంలోని అన్ని మసీదులకు పెద్దన్న పాత్ర పోషిస్తుందన్నారు. పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా పట్టణంలోని 17 మసీదుల పెష్మాంలకు రూ.5 వేలు, మౌజన్లలకు రూ.3 వేలు చొప్పున అందించడం జరిగిందన్నారు. అనంతరం అంజుమన్ సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులకు నెల జీతంతో పాటు రంజాన్ తోఫా మరియు దుస్తులు అందించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో కమిటీ కమిటీ ఉపాధ్యక్షులు బాజీవలి, కార్యదర్శి అబ్దుల్ కరీం, సంయుక్త కార్యదర్శి రఫీ, మీరా సాహెబ్, సభ్యులు మౌలాలి, ఆదం, మజీద్, ఖాసిం, సిద్దయ్య, హనీఫ్, పేష్మాంలు, మౌజన్లు పాల్గొన్నారు.

## అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే 'ఉల్లాస్' లక్ష్యం

**ప్రజాశక్తి-నిజాంపట్నం**

నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే ఉల్లాస్, నవభారత్ సాక్షరతా కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని ఏపీఎం డి.మస్తాన్ రావు అన్నారు. ఉల్లాస్ కార్యక్రమం ద్వారా చదువు నేర్చుకున్న పొదుపు సంఘాల మహిళలకు ఆదివారం మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో వయోజన విద్య శాఖ వారు పరీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 645 మంది పరీక్ష రాశారని చెప్పారు. కన్వీనర్‌గా ఏపీఎం డి.మస్తాన్ రావు, సూపర్వైజర్‌గా సిహెచ్ శివరామ ప్రసాద్ వ్యవహరించగా వెలుగు సీసీలు శేషగిరిరావు, గాంధీ, శేష అవతారం, ఆనంద్ పర్యవేక్షించారని ఏపీఎం తెలిపారు.

**మేదరమెట్ల :** వయోజనులకు మండల స్థాయిలో ఆదివారం ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసి అసెస్మెంట్ టెస్ట్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన పరీక్షలో 618 మందికి గాను 575 మంది హాజరైనట్లు, మరో 43 మంది పరీక్షకు హాజరు కాలేదని స్థానిక ఏపిఎం పి.మాణిక్యరావు తెలిపారు. మండల పరిధిలో అంగన్‌వాడీ కార్యకర్తల ఆధ్వర్యంలో 31 సెంటర్లలో ఈ పరీక్ష రాయడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు.

# రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారు..

(మొదటిపేజీ తరువాయి)

తెలిపారు. కానీ కొత్త చట్టంలో ఆ విషయం ఎక్కడా పొందుపరచలేదన్నారు. వ్యవసాయ ధరల భీమా పెట్టుబడి పథకం రైతులను సమస్యల నుండి కాపాడుతుందని పాలకులు పేర్కొనటం దుర్మార్గమన్నారు. ఈ బీమా పథకాలు రైతుల సంక్షేమం కోసం కాకుండా కంపెనీల లాభాల కోసం అన్న తీరుగా ఉన్నాయన్నారు. విజయవాడ సిద్ధార్థ న్యాయ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య చెన్నుపాటి దివాకర్ బాబు మాట్లాడుతూ ఉమ్మడి జాబితాలో ఉన్న విద్యుత్ విషయంలో రాష్ట్రాలకు ఎటువంటి సమాచారం లేకుండా, కోవిడ్ సమయంలో, ప్రజలు ఎవరూ బయటకు రాని సమయంలో, గౌతమ్ అదానీ కార్యాలయంలో తయారుచేసిన విద్యుత్ సవరణ బిల్లు 2020 ఆర్డినెన్స్‌ను ప్రజలు నెత్తిన రుద్దారన్నారు. జగన్ ఐదేళ్ల పాలనలో కేంద్రంలోని మోడీ ప్రభుత్వం చెప్పిన తీరుగా తూచా తప్పకుండా విద్యుత్ సవరణ బిల్లు 2020 అమలు చేసి ప్రజలపై విద్యుత్ భారాలను మోపారన్నారు.

అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టిపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం దేశంలో మతసామరస్యాన్ని తుంగలో తొక్కుతుందన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాలను బేఖాతర్ చేస్తూ ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా ముస్లిం మైనార్టీ ఇళ్లను బుల్డోజర్లతో కూల్చివేస్తోందన్నారు.

ఓపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షులు చావలి సుధాకర్‌రావు మాట్లాడుతూ దేశంలోని సహజ సంపద, సహజ వనరులు దేశ ప్రజల అభివద్ధికి దోహదపడాల్సి ఉండగా కార్పొరేట్లకు దోచిపెడుతున్నట్లు ఆరోపించారు. ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షులు బి.పద్మ మాట్లాడుతూ రాజ్యాంగానికి విరుద్ధంగా మోడీ ప్రభుత్వం దేశంలోని 12 పోర్టులు, ఆరు విమానాశ్రయాలు అదానీకి కట్టబెట్టారన్నారు. వేల ఎకరాలు బొగ్గు గనులు అప్పనంగా ఇచ్చారన్నారు. తొలుత స్వాతంత్ర సమరయోధులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ వర్ధంతి పురస్కరించుకొని చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రైతాంగ ఉద్యమంలో ఎన్నో పోరాటాలు చేసిన ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వడ్డే హనుమారెడ్డిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఏపీ రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పమిడి వెంకట్రావు, ఏపీ రైతు కూలి సంఘం జిల్లా కార్యదర్శి లలిత కుమారి, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు కోడూరి నాచార్లు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయురాలు ఆత్మహత్య

**ప్రజాశక్తి-మార్కాపురం**



మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ సైదుబాబు

ఉపాధ్యాయురాలు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మార్కాపురం పట్టణంలోని కొండేపల్లి రోడ్డులో ఆదివారం సాయంత్రం జరిగింది. వివరాలు ఇలా... మార్కాపురం పట్టణంలోని జడ్‌పి బాలికల ఉన్నత పాఠశాలలో చదలవాడ పద్మజ(52) ఉపాధ్యాయురాలుగా పని చేస్తున్నారు. ఆమె భర్త శ్రీనివాస్ జెన్‌కోలో పని చేస్తూ స్వచ్ఛంద పదవీ విరమణ చేశారు. వారికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. పిల్లలు ఇద్దరూ ఇతర ప్రాంతాల్లో చదువుతున్నారు. పట్టణంలోని కొండేపల్లి రోడ్డులో నివాసం ఉంటున్నారు. ఆదివారం ఏమి జరిగిందో ఏమో తెలియదు కానీ... ఉపాధ్యాయురాలు పద్మజ ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు. పట్టణ ఎస్ఐ ఎం.సైదుబాబు సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## బైక్‌ను ఢీకొన్న ట్రాక్టర్

**యువకుడికి తీవ్ర గాయాలు**

**ప్రజాశక్తి-శింగరాయకొండ**

శింగరాయకొండ జాతీయ రహదారి పరిధిలో పెద్ద కనుమల్ల వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గుడ్లూరుకు చెందిన కర్పూరపు భాను ప్రసాద్‌కు తీవ్ర గాయాలయ్యాయి. భాను ప్రసాద్ గుంటూరు టౌన్‌లో బజాజ్ కంపెనీలో సేల్స్ ఆఫీసర్‌గా పనిచేస్తున్నారు. గుంటూరు నుంచి బయలుదేరి తన మోటార్ సైకిల్ మీద వస్తుండగా మార్గ మధ్యంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. శింగరాయకొండ మండలంలోని పెద్ద కనుమల్ల సెంటర్ వద్దకు వచ్చేసరికి కావలి వైపు నుంచి వస్తున్న గుర్తు తెలియని ట్రాక్టర్ ఢీకొట్టింది. దీంతో భానుప్రసాద్ బైక్‌పై నుంచి కిందపడగా కుడి కాలు గాయమైంది. హైవే అంబులెన్స్‌లో హాస్పిటల్‌కి తరలించారు.

## బైక్‌లు ఢీకొని భార్యాభర్తలకు తీవ్ర గాయాలు

**ప్రజాశక్తి-పంగులూరు**



గాయపడిన యొహోషువ

ఎదురెదురుగా వస్తున్న రెండు మోటార్ సైకిళ్ళు ఢీకొన్న ప్రమాదంలో భార్యాభర్తలకు తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని అలవలపాడు రోడ్డులో ఆదివారం జరిగింది. నాగులుప్పలపాడు మండలం, తిమ్మసముద్రం గ్రామానికి చెందిన తేళ్ల యెహొషువ అతని భార్య వెంకటరత్నంలు మద్దిపాడు మండలం, వెల్లంపల్లి వద్ద పొగాకు పనికి వెళ్లి అక్కడే నివాసం ఉంటున్నారు. తిమ్మసముద్రంలో వీరి బంధువు చనిపోయాడన్న వార్త తెలుసుకొని మోటార్ సైకిల్‌పై తిమ్మసముద్రం బయలుదేరారు. జాతీయ రహదారిపై అలవలపాడు అడ్డ రోడ్డు దగ్గర నుండి, అలవలపాడు వైపు వస్తుండగా ఎదురుగా వస్తున్న మోటార్ సైకిల్ ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో యెహొషువ అతని భార్యకు తలలకు తీవ్ర గాయాలు అయ్యాయి. వీరిని 108 వాహనంలో మొదట అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, మెరుగైన వైద్యం కోసం ఒంగోలు కిమ్స్ ఆసుపత్రికి తరలించి అక్కడి నుంచి గుంటూరు హాస్పిటల్‌కి తరలించినట్లు తెలిసింది. ప్రస్తుతం వీరిద్దరి పరిస్థితి ప్రమాదకరంగా ఉన్నట్లు తెలిసింది. రెండవ మోటార్ సైకిల్ వ్యక్తి ఎవరన్నది తెలియరాలేదు. రేణంగవరం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## జూదరులు అరెస్టు

**ప్రజాశక్తి-కారంచేడు**

పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను ఆదివారం కారంచేడు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎస్ఐ వెంకటరావు తెలిపిన వివరాల మేరకు.. మండలంలోని కుంకులమర్రు శివారులో పేకాట ఆడుతున్నట్లుగా అందిన సమాచారం మేరకు తమ సిబ్బందితో దాడి చేశారు. పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.3,400 నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.


# నేటి తరానికి స్ఫూర్తి భగత్‌సింగ్

## వర్ధంతి సందర్భంగా ఘన నివాళి

**ప్రజాశక్తి-బాపట్ల**

పిన్నవయసులోనే దేశం కోసం ప్రాణాలిచ్చిన భగత్ సింగ్ నేటి తరానికి స్ఫూర్తి అని ఫోరం ఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి సాయిబాబు అన్నారు. ఆదివారం భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో మండల కార్యాలయం వద్ద భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సాయిబాబు మాట్లాడుతూ ప్రజల్లో తిరుగుబాటు స్పృహను కలిగించిన భగత్‌సింగ్ రుణం భారతదేశం ఎన్నటికీ తీర్చుకోలేనిదన్నారు. విప్లవ మార్గాన్ని ఎంచుకొని, అలుపెరగని పోరాటం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం దగ్గుబాటి సురేష్, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు వినయ్ కుమార్, న్యాయవాది జమృద్ బాషా, ఎస్ ప్రసాద్, ప్రకాశరావు, నర్రా సాంబు, రౌతు వేణు పాల్గొన్నారు.

**అద్దంకి:** స్వాతంత్ర సమరయోధుడు భగత్‌సింగ్ 94వ వర్ధంతి ఆదివారం స్థానిక సుందరయ్య భవన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఎం పట్టణ కార్యదర్శి తంగిరాల వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించగా సిపిఎం నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ కార్మిక యూనియన్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ బ్రిటిష్ పాలకుల నిరంకుశత్వాన్ని ధీటుగా ఎదుర్కొన్న సమరయోధుడు భగత్ సింగ్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డి.గంగాధర్, కెపి రాజు, మంద జోసెఫ్, రావులపల్లి కోటేశ్వరరావు, కెవి శ్రీనివాసరావు, ఎస్.కె కరీం తదితరులు పాల్గొన్నారు.



బాపట్లలో భగత్ సింగ్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న దృశ్యం



అద్దంకిలో భగత్‌సింగ్‌కు నివాళులర్పిస్తున్న నేతలు

**రేపల్లె:** దేశంలోని కార్పొరేట్ శక్తులు నుంచి దేశాన్ని కాపాడుకోవటానికి భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాటాల్లోకి రావాలని సీపీఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సిహెచ్. మణిలాల్ పిలుపునిచ్చారు. కొరటాల మీటింగ్ హాల్లో ప్రజా సంఘాలు విద్యార్థి, యవజన, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి నిర్వహించారు. ముందుగా భగత్ సింగ్ చిత్రపటానికి ప్రజాసంఘాల నాయకులు కె.ఆశీర్వాదం పూలమాల వేసి నివాళి అర్పించారు. ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సీపీఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సిహెచ్.మణిలాల్ మాట్లాడుతూ దేశంలో బ్రిటిష్ పాలన ఉండకూడదని భగత్ సింగ్ దేశ స్వాతంత్ర్యం ఉద్యమంలో చిన్న వయసులోనే ప్రాణాలర్పించారన్నారు. భగత్ సింగ్ స్ఫూర్తితో నేడు దేశంలో ఉన్న కార్పొరేట్ శక్తులకి మద్దతు ఇస్తున్న పాలనపై ప్రజలంతా కలిసి పోరాటాలోకి రావాలని పిలపునిచ్చారు. ప్రజల మధ్య మతం, కులం పేరుతో విభేదాలు సృష్టిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కె.ఆశ్విరాధం, కెవి లక్ష్మణరావు, వై.నవీన్, కె.రమేష్, జే.ధర్మరాజు, డి.శ్రీనివాస్, జి.దానియేలు తదితరులు పాల్గొన్నారు.

**భట్టిప్రోలు:** భగత్ సింగ్, రాజు గురు సుఖదేవ్‌లను యువత స్ఫూర్తిగా తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ బాపట్ల జిల్లా ఉపాధ్యక్షులు పి.మనోజ్ కుమార్ సూచించారు. భగత్ సింగ్, రాజ్‌గురు సుఖదేవుల 94వ వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం అద్దెపల్లిలో వారి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మనోజ్ కుమార్ మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం బ్రిటిష్ సామ్రాజ్యవాదులపై పోరాడి ఉరీకంబం ఎక్కిన గొప్ప దేశభక్తులన్నారు. అటువంటి వీరులను స్మరించుకోవడం ప్రతి ఒక్కరికీ గర్వకారణం అన్నారు. వీరిని ఆదర్శంగా తీసుకుని నేటి విద్యార్థులు, యువకులు ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు.



రేపల్లెలో నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు



భట్టిప్రోలులో భగత్‌సింగ్, సుఖ్‌దేవ్‌లకు నివాళులర్పిస్తున్న మనోజ్



అపరాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఆనందబాబు

## అపరాల కొనుగోలు కేంద్రం ప్రారంభం

**ప్రజాశక్తి-అమృతలూరు**

మండలం కేంద్రం అమర్తలూరు గ్రామంలో ది.అమర్తలూరు కో ఆపరేటివ్ రూరల్ క్రెడిట్ సోసిటీ లిమిటెడ్ కార్యాలయంలో ఆదివారం ఏపీ మార్క్‌ఫెడ్ మరియు నాఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెసలు, మినుములు కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏసీఆర్‌సిఎస్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం అపరాలు పండించిన రైతులకు గిట్టుబాటు ధరను కల్పించేందుకుగాను ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రైతులు దళారుల బారిన పడకుండా మద్దతు ధరకు కొనుగోలు కేంద్రంలో అమ్ముకోవటం వలన సకాలంలో చెల్లింపులు కూడా జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఉయ్యూరు లోకేశ్వరి, మార్క్‌ఫెడ్ సిబ్బంది, సొసైటీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేను సత్కరిస్తున్న మాదిగ ఐక్య జనసమితి నాయకులు

## ఎమ్మెల్యే కొండయ్యకు సత్కారం

**ప్రజాశక్తి-చీరాల**

ఎస్సీ వర్గీకరణకు మద్దతుగా కూటమి ప్రభుత్వం శాసనసభలో ఆమోదించినందుకు పలువురు ఎస్సీ నాయకులు ఎమ్మెల్యే కొండయ్యను ఘనంగా సత్కరించారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో మాదిగ ఐక్య జన సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి ఎమ్మెల్యే కొండయ్యకు అభినందనలు తెలిపి ఆయనను సత్కరించి కేక్ కటింగ్ చేసి కృతజ్ఞతలు తెలియజేశారు. మాదిగ ఐక్య జనసమితి వ్యవస్థాపకుడు రావినూతల నాగేశ్వర రావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడతూ వర్గీకరణపై కూటమి ప్రభుత్వం నిర్ణయం ఎస్సీలలో నూతన ఉత్సాహాన్ని నింపిందన్నారు. వర్గీకరణ కూటమి ప్రభుత్వానికే సాధ్యమైందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ దుడ్డు సైమన్, ఇంచార్జి మున్నంగి అరుణ్ కుమార్, పమిడి యోహాన్, పండ్లూరి శిరీష, తేళ్ల బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కొండయ్య ప్రత్యేక పూజలు

**ప్రజాశక్తి-వేటపాలెం**

మండల పరిధిలో రామన్నపేట గ్రామంలో ఆదివారం శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చీరాల నియోజకవర్గ ఎమ్మెల్యే ఎం.ఎం.కొండయ్య హాజరయ్యారు అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందుకున్నారు. అనంతరం ప్రఖ్యాతి చెందిన శ్రీ కనక నాగవరపు అమ్మ దేవస్థానం వద్ద గవిని సోమయ్య నిర్వహించు పొంగళ్లు కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఇంకొల్లులో నేత్రదానం



పూర్ణచంద్రరావు(ఫైల్)

**ప్రజాశక్తి-ఇంకొల్లు**

ఇంకొల్లుకు చెందిన కిరాణా వ్యాపారి పొత్తూరు పూర్ణచంద్రరావు (85) ఆదివారం వృద్ధాప్యరీత్యా అనారోగ్యంతో మృతి చెందాడు. మృతి చెందిన చంద్రరావు కళ్ళను వారి కుటుంబ సభ్యులు దానం చేశారు. పెదకాకానికి చెందిన శంకర్ నేత్ర వైద్యశాల సిబ్బంది వచ్చి కార్నియాను సేకరించారు. భార్య కాశీ అన్నపూర్ణ, కోడలు ఉషారాణి, కిరణ్ కుమార్, శ్రీలత, కిషోర్ కుమార్, వాసుదేవరావు, ఇంకొల్లు రోటరీ అవయవ దాన కమిటీ సభ్యులు సోమేపల్లి రామ్మోహన్రావు, జెట్టి స్వామి, రోటరీ అధ్యక్షులు మొహమ్మద్ రఫీ, వంకాయలపాటి శివన్నారాయణ తదితరులు ఉన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులు అందజేత

**ప్రజాశక్తి-వేమూరు**

వేమూరు గ్రామానికి చెందిన ముగ్గురు అనారోగ్య బాధితులకు ప్రభుత్వం నుంచి మంజూరైన సీఎం సహాయ నిధి చెక్కులను ఆదివారం ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు అందజేశారు. గ్రామానికి చెందిన కొల్లిపర అపర్ణ హార్ట్ ఆపరేషన్ ఖర్చుల నిమిత్తం రూ.1,79,940, నాదెండ్ల రామకృష్ణకు రూ.55,684, అన్నె వీరాంజనేయ ప్రసాద్‌కు రూ.30 వేలు, పెరవలి గ్రామానికి చెందిన విష్ణుమొలకల రామారావుకు రూ.52,983 చొప్పున మంజూరయ్యాయి. చెక్కులను వారి కుటుంబ సభ్యులకు చెక్కు రూపంలో నక్కా ఆనంద బాబు అందజేశారు.

## నల్లమడ రైతు సంఘం ఆధ్వర్యంలో నేడు ధర్నా

**ప్రజాశక్తి-పర్చూరు**

నల్లబర్లీ రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద సోమవారం ఉదయం 10 గంటలకు రైతులతో ధర్నా నిర్వహిస్తున్నట్లు నల్లమడ రైతు సంఘం అధ్యక్షులు కొల్లా రాజ మోహన్ రావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నల్లబర్లీ పొగాకుకు వ్యాపారులు మూడోవంతు ధర యివ్వడాన్ని ఆపి, కంపెనీలు స్వయంగా గతేడాది ధరకే కొనేలా చర్యలు చేపట్టాలన్నారు. పంటలకు మద్దతు ధరల్ని స్వామినాథన్ కమీషన్ నివేదిక ప్రకారం ప్రకటించి చట్టబద్ధం చేయాలన్నారు. పభుత్వం ప్రకటించిన ధరలకే కొనేలా వ్యాపారులపై నియంత్రణ చర్యలు తీసుకోవాలనే అంశాలపై ధర్నా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. స్పందనలో కలెక్టర్‌కి రైతుల డిమాండు లేఖని యిచ్చి తక్షణమే చర్య తీసుకోవాలని కోరుతున్నామని, కావున జిల్లా వ్యాప్తంగా రైతులందరూ ధర్నాలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.



ఎమ్మెల్యే అశోక్‌రెడ్డిని సన్మానిస్తున్న 14వ వార్డు టీడీపీ నాయకులు

## పట్టణాభివృద్ధికి కృషి చేస్తా

### ఎమ్మెల్యే అశోక్‌రెడ్డికి ఘనసన్మానం

**ప్రజాశక్తి-గిద్దలూరు**

గత 2024 ఎన్నికలలో ఘన విజయం సాధించిన ఎమ్మెల్యే అశోక్‌రెడ్డికిని పట్టణంలోని పిఆర్ కాలనీ సత్యనారాయణ స్వామి కళ్యాణ మండపంలో ఆదివారం 14వ వార్డు టీడీపీ నాయకులు, ముఖ్య నాయకులు ఎమ్మెల్యేను శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో స్థానిక నాయకులు ఎమ్మెల్యేకు పలు అభ్యర్ధనలను అందించారు. ముండ్లపాడు రోడ్డులోని శ్మశాన వాటికను అభివృద్ధి చేసి, రక్షణ గోడ నిర్మించాలని, సగిలేరు వాగు ముంపు ప్రాంతాలలో రక్షణ గోడ ఏర్పాటు చేయాలని, పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని పలువురు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ గిద్దలూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయటం తన బాధ్యత అని, ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కాశీ రంగారెడ్డి, బోయిలపల్లి కిషోర్, బత్తుల వెంకటేశ్వర్లు, పట్టణ, కౌన్సిలర్లు, నాయకులు, రిటైర్డ్ ఉద్యోగులు, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

## 1243 మందికి ఉచిత వైద్య పరీక్షలు

**ప్రజాశక్తి-చీరాల**

రామానంద ట్రస్ట్ ఆధ్వర్యంలో వాడరేవు ఆశ్రమం ఆవరణలో షుగరు వ్యాధికి ఉచిత వైద్య శిబిరం ఆదివారం నిర్వహించారు. వైద్య శిబిరంలో వివిధ ప్రాంతాల నుంచి వేకువ జామునుండే వచ్చిన 1243 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు చేశారు. నెల రోజులకు సరిపడ మందులు ఉచితంగా అందజేసినట్లు ఆశ్రమ మేనేజర్ నారాయణం సురేష్ తెలిపారు. శిబిరానికి హాజరైన వారందరికీ అల్పాహారం, తాగునీరు, ఇతర సహాయక ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా వైద్యులు రోగులకు అవగాహన కల్పించారు. వేసవిలో తీసుకోవాలసిన జాగ్రత్తలు వివరించారు. రోజువారీ జీవన విధానం మార్చుకోవాలని చెప్పారు. ఆహారపు అలవాట్లు మార్చుకుంటే షుగర్ నియంత్రణలో ఉంటుందని సూచించారు. మానసిక ఆందోళన తగ్గించుకోవాలని చెప్పారు. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం వ్యాయామం, నడక అలవాటు చేసుకోవాలని చెప్పారు. వైద్య శిబిరంలో డాక్టర్ ఎం.రాజరాజేశ్వరి, డాక్టర్ కమలా రాజేశ్వరి, డాక్టర్ లలిత్ ప్రకాష్, డాక్టర్ పేట శ్రీకాంత్, డాక్టర్ ప్రకాష్ వైద్య పరీక్షలు చేశారు. ట్రస్ట్ ఉపాధ్యక్షులు కె.కృష్ణారావు, సాయి ఫణికిషోర్, చందన, కామేశ్వరరావు, ఎంజి శంకరరావు, బసవరావు, కుమార్, ఎ.సురేష్, మిత్ర ల్యాబ్ వలి, గోపాల్, వాడరేవు స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, చీరాల మహిళా కళాశాల విద్యార్థులు రోగులకు ఆహారం, తాగునీరు ఏర్పాట్లు చేశారు.



వైద్యశిబిరానికి హాజరైన ప్రజలు

ఆర్థికంగా వెనుకబడిన వారికి..

# విద్య, వైద్యం అందేలా ప్రత్యేక దృష్టి

**తెలుగు రాష్ట్రాల కమ్మ ప్రతినిధుల ఆత్మీయ సమావేశం తీర్మానం**

**ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్**

కమ్మవారిలో ఆర్థికంగా వెనుకబడిన వారికి నాణ్యమైన విద్య, వైద్యం, ఉపాధి అందేలా ప్రత్యేక దృష్టి సారించాలని ఉభయ తెలుగు రాష్ట్రాల కమ్మ ప్రతినిధుల ఆత్మీయ సమావేశం తీర్మానించింది. ఒంగోలు వి.కె.బి. రెసిడెన్సీలో ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం ఆధ్వర్యంలో జరిగిన (డాక్టర్ బి.వి.ఎల్. నారాయణ ప్రాంగణం)లో ఈ ఆత్మీయ సమావేశం ఆదివారం నిర్వహించారు. 'కమ్మవారి సేవా సమాఖ్య - ఆంధ్రప్రదేశ్' అనే సంస్థను వివిధ సంఘాల పెద్దలతో ఏర్పాటు చేసి భవిష్యత్తులో కమ్మవారి అభ్యున్నతికి చేపట్ట వలసిన కార్యక్రమాల ప్రాధాన్యతను వివరించారు. కార్యక్రమానికి ప్రకాశం జిల్లా కమ్మ వారి సేవా సంఘం అధ్యక్షులు మండవ మురళీకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సమావేశం చేసిన పలు తీర్మానాలను వెల్లడించారు. నిరుద్యోగ యువతీ యువకులకు వృత్తి నైపుణ్యం పెంచేందుకు నిపుణులతో శిక్షణ ఇప్పించటం, వారికి ఉద్యోగం కల్పించుటలో సహాయం చేయాలన్నారు. రాష్ట్ర రాజధాని ప్రాంతంలో కమ్మభవన్ నిర్మించి.. ఈ కార్యక్రమాలు నిర్వహించేలా కృషి చేయాలన్నారు. రాష్ట్ర స్థాయి మరియు జాతీయ స్థాయిలో రాణిస్తున్న క్రీడాకారులకు అత్యుత్తమ శిక్షణ అందించే వీలుగా వారికి స్పాన్సర్స్‌ను ఏర్పాటు చేయాలన్నారు. కాకతీయ ఎడ్యుకేషన్ ట్రస్ట్ ద్వారా ప్రస్తుతం నిర్వహిస్తున్న బాల, బాలికల వసతి గహాల సంఖ్య 100కు పెంచాలన్నారు. దేశ, విదేశాల్లో ఉంటున్న కమ్మ ప్రముఖులను ఒక తాటి పైకి తెచ్చి కమ్మ మహాసభ నిర్వహిం చాలన్నారు. కార్యక్రమానికి సమన్వయకర్తగా మండవ రమ వ్యవహరించారు. కార్యక్రమంలో గూడూరి సత్యనారాయణ (హైదరాబాద్), గన్ని భాస్కరరావు (తానా మాజీ అధ్యక్షులు), కోమటి జయరాం (రాజమండ్రి), జీవీ రాయుడు (గుంటూరు), కొత్తపల్లి రమేష్‌చంద్ర (గుంటూరు), జస్టిస్ చల్లా కొండయ్య, సామినేని కోటేశ్వరరావు, అక్కిన మునికోటేశ్వరరావు, టిటిడి బోర్డు సభ్యులు గుమ్మడి రామకష్ణ, మండలపు జగదీష్, కనకమేడల కళ్యాణ్‌చక్రవర్తి, మండవ సుబ్బారావు, రెండు రాష్ట్రాల నుంచి కమ్మ ప్రతినిధులు, పెద్దలు పాల్గొన్నారు.



ఆత్మీయ సమావేశం ప్రారంభం సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేస్తున్న అధ్యక్షులు మండవ మురళీకృష్ణ, కమ్మ సంఘం పెద్దలు



భగత్‌సింగ్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు

# భగత్‌సింగ్ వారసత్వాన్ని కొనసాగిద్దాం

**ప్రజాశక్తి -ఒంగోలు సిటీ**

భగత్‌సింగ్ స్ఫూర్తితో సామ్రాజ్యవాద, మతోన్మాద వ్యతిరేక పోరాట వారసత్వాన్ని కొనసాగిస్తామని డివైఎఫ్ఐ ప్రతిన బూనింది. ఆదివారం నాడు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్‌దేవ్‌ల 94వ వర్ధంతిని పురస్కరించుకుని నగరంలో భగత్‌సింగ్ కాలనీలో డివైఎఫ్ఐ నగర్ కమిటీ ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. నగర ఉపాధ్యక్షులు కె.వంశీదర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కే ఎఫ్ బాబు మాట్లాడుతూ దేశంలో లౌకికవాదం, సామ్యవాదం కోసం చివరి దాకా భగత్ సింగ్ నిలబడ్డారని తెలిపారు. ప్రభుత్వాలు యువతకు ఇచ్చిన హామీలు అమలు చేయటంలో యువతను మోసగిస్తున్నాయని భగత్ సింగ్ ఉద్యమస్ఫూర్తితో ప్రభుత్వ హామీల అమలుకు ఉద్యమించాలన్నారు. డివైఎఫ్ఐ మాజీ నాయకులు తంబి శ్రీను మాట్లాడుతూ నగరంలో భగత్ సింగ్ కాలనిలో నెలకొన్న సమస్యలపై యువత కషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో నగర నాయకులు పి నాని, పి వెంకటరావు, రామకష్ణ, గుంజి శ్రీను, విజయలక్ష్మి పాల్గొన్నారు.

# క్షయ పట్ల నిర్లక్ష్యం వద్దు..



- సకాలంలో వైద్యపరీక్షలు తప్పనిసరి
- జిల్లాలో 4784 కేసులకు చికిత్స
- నేడు ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం

**ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్**

**క్షయ వ్యాధి మనిషి లాలాజల తుంపర్ల ద్వారా ఒకరి నుంచి ఒకరికి సోకుతోంది. క్షయపై ప్రజలు ఆదమరిస్తే అధోగతి పాలయ్యే పరిస్థితులు ఉన్నాయి. లక్షణాలు ఉన్నప్పుడు నిర్లక్ష్యం వహించకుండా సరైన సమయంలో వ్యాధిని గుర్తించి మందులు వాడితే క్షయను నివారించవచ్చు. క్షయ వ్యాధి పట్ల ప్రజలలో అవగాహన కలిగించేందుకు ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతి ఏటా మార్చి 24న ప్రపంచ క్షయ నివారణ దినోత్సవాన్ని నిర్వహిస్తోంది. క్షయ వ్యాధి లక్షణాలు, నివారణ పద్ధతులపై ప్రజాశక్తి ప్రత్యేక కథనం..**

రాబర్ట్ కోచ్ అనే శాస్త్రవేత్త మైక్రోబాక్టీరియం ట్యూటేర్కలోసిస్ అనే క్షయవ్యాధి కారక బ్యాక్టీరియాను 1882 మార్చి 24న కనుగొన్నారు. ప్రపంచం వ్యాప్తంగా ఆరోజున క్షయ వ్యాధి దినోత్సవంగా గుర్తించారు. క్షయ వ్యాధి పట్ల ప్రజలలో అవగాహన కలిగించేందుకు ప్రపంచ ఆరోగ్య సంస్థ చర్యలు తీసుకుంటుంది. ప్రతి సంవత్సరం ఒక అంశాన్ని ఎంచుకొని ప్రజలలో అవగాహన కలిగిస్తున్నారు.

### క్షయ వ్యాధి లక్షణాలు

- 2 వారాలకు మించి దగ్గు, జ్వరం
- దగ్గినప్పుడు కళ్లలో రక్తం పడటం
- శరీర బరువులో తగ్గటం
- ఛాతి ఎక్స్-రే లో ఏమైనా అనుమానస్పద మరకలు
- దీర్ఘకాలిక వ్యాధులు ఉన్న వారు ఒక్క రోజు దగ్గు వచ్చిన మీ దగ్గరలో ఉన్నా కళ్ళె పరీక్షా కేంద్రానికి వెళ్లి పరీక్షలు చేయించుకోవాలి.

### 4784 కేసులకు చికిత్స

గత ఏడాది 75,150 కళ్ళె పరీక్షలు చేయగా 4784 కేసులు గుర్తించి వారికి చికిత్సను అందించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో 2823 కేసులు, ప్రైవేట్ హాస్పిటల్స్‌లో 1961 కేసులు నమోదయ్యాయి. క్షయ రోగుల ఇంటి సభ్యులకు, వారిని కలిసిన వారు తప్పనిసరిగా కళ్ళె మైక్రోస్కోపి పరీక్ష, సిబి నాట్ పరీక్ష చేయించుకోవాలి. టిబి ఇన్ఫెక్షన్ పాజిటివ్ వస్తే ముందస్తుగా టిబి నివారణ చికిత్స మందులు ఇస్తారు. టిబి రోగులు 2024 నవంబర్ 1కి ముందుగా గుర్తించి చికిత్స తీసుకున్న వారికి నెలకి రూ.500 రూపాయిలు చొప్పున 6 నెలల పాటు ఇస్తారు. 2024 నవంబర్ 1 తరువాత వచ్చి చికిత్స తీసుకుంటున్న రోగులకు నెలకి రూ.వెయ్యి చొప్పున 6 నెలల పాటు ప్రధాన మంత్రి నిక్షయ పోషణ పథకంలో ఇస్తారు. జిల్లాలో 12 టిబి యూనిట్లు ఉండగా వాటి ద్వారా కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు అనుసంధానం చేసి జిల్లాలో టిబి కేసులు గుర్తించి, పరీక్షలు చేసి, మందులు ఇస్తున్నారు. ప్రైవేట్ హాస్పిటల్స్, ప్రైవేట్ మందులు షాపుల భాగస్వామ్యంతో డ్రగ్ కంట్రోల్ ఇన్‌స్పెక్టర్ సహకారంతో ఎక్కడైనా టిబి కేసులు గుర్తించి మందులు అందజేస్తారు.



కళ్లె మైక్రోస్కోపి పరీక్ష

### జిల్లాలో 73 మైక్రో స్కోపీ కేంద్రాలు

జిల్లాలో రెండు సిబిన్యాట్ యంత్రాలు ఉన్నాయి. ఒంగోలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల, మార్కాపురం జిల్లా ఆసుపత్రులలో ఈ యంత్రాలు ఉ 33 ఆర్‌టి పిసిఆర్ యంత్రాలు అన్ని కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, మండల కేంద్రాలలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఉన్నాయి. 72 మైక్రోస్కోపీ కేంద్రాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఉన్నాయి. అక్కడ కళ్ళె పరీక్షను చేస్తారు.

## నేడు అవగాహన ర్యాలీ

**డాక్టర్ బెజవాడ శ్రీవాణి, ఇన్‌ఛార్జి జిల్లా క్షయ నివారణ అధికారి**



జిల్లాలో ప్రజలు, అధికారులు, ఉద్యోగులు రాజకీయ నాయకుల సహకారంతో క్షయ వ్యాధి నివారణకు చర్యలు తీసుకుంటున్నాం. ప్రపంచ క్షయ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం కలెక్టరేట్ వద్ద అవగాహన ర్యాలీని కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ప్రారంభిస్తారు. కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ టి.వెంకటేశ్వర్లు, వైద్యాధికారులు పాల్గొంటారు. ప్రపంచ క్షయ నివారణ అవగాహన ర్యాలీలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలి.

## దగ్గు ఎక్కువ రోజులుంటే వైద్యుడిని సంప్రదించాలి

**డాక్టర్ కాపా అనిల్‌కుమార్, పల్మనాలజిస్ట్, ఉపాస్ సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్, ఒంగోలు**



రెండు వారాలకు మించిన దగ్గు ఉంటే వెంటనే డాక్టర్‌ను సంప్రదించి.. కళ్లె పరీక్ష చేయించుకోవాలి. రెండు వారాలకు మించిన జ్వరం, గడిచిన 3 నెలల కాలంలో శరీర బరువులో 5 నుంచి 10 శాతం బరువు తగ్గటం, దగ్గినప్పుడు కళ్లలో రక్తం పడటం, ఛాతి ఎక్స్-రే లో ఏమైనా అనుమానస్పద మరకలు ఉండటం.. ఇవన్నీ క్షయ లక్షణాలు.. కోమోర్బిడిటీస్ ఉన్న వారు షుగర్, కేన్సర్, కిడ్నీ వ్యాధులు, పౌష్టికాహారలోపం ఉన్న వారు, మరియు దీర్ఘకాలిక వ్యాధులు ఉన్న వారు ఒక వారం పాటు దగ్గు వస్తే.. ఛాతీ వైద్యనిపుణులను సంప్రదించి.. పరీక్షలు చేయించుకోవాలి.

## ఒంగోలులో కాగడాల ప్రదర్శన

**ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్**

కార్పొరేట్ కాషాయ ఫాసిజాన్ని ఓడించటమే భగత్‌సింగ్‌కు ఇచ్చే నిజమైన నివాళని పలువురు వక్తలు పేర్కొన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన విప్లవ వీర కిశోరాలు సహిద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల 94 వ వర్ధంతిని సందర్భంగా ఒంగోలు కలెక్టర్ కార్యాలయం ఎదుట మంచి పుస్తకం షాపు వద్ద ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఒంగోలు పట్టణంలో అంబేద్కర్ విగ్రహం నుండి చర్చి సెంటర్ వరకు కాగడాల ప్రదర్శన చేపట్టారు. కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) రెడ్ స్టార్ జిల్లా కార్యదర్శి భీమవరపు సుబ్బారావు, ఓపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షులు చావలి సుధాకరరావు, సోషల్ డెమొక్రటిక్ ఫోరం కన్వీనర్ కత్తి కళ్యాణ్, రిమ్స్ హెచ్.ఓ.డి డాక్టర్ సుధాకర్ బాబు, కెఎన్‌పిఎస్ జిల్లా నాయకులు జార్జి, సిపిఐ నాయకులు నూనె జగన్మోహనరావు, ఐఎల్పి రాష్ట్ర అధ్యక్షులు సుందరం, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ పి. పేరయ్య పాల్గొన్నారు.



దేవప్రసాద్‌ను పరామర్శిస్తున్న డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి

## 'బూచేపల్లి' పరామర్శ

**ప్రజాశక్తి-దర్శి**

అద్దంకిలో వైసిపి ఎస్సీసెల్ అధ్యక్షులు దేవప్రసాద్ భార్య అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని శాసన సభ్యులు, వైసిపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ఆదివారం వారి ఇంటికి వెళ్ళి పరామర్శించారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యేలు అన్నా, ఉడుముల

## 'కూటమి' మోసపు హామీలు

**ప్రజాశక్తి-కొనకనమిట్ల**

రాష్ట్ర ప్రజానీకానికి మోసపు మాటలు చెప్పి గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేదని గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం వైసిపి ఆన్‌ఛార్జి అన్నా వెంకట రాంబాబు, కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి విమర్శించారు. మండలంలోని గార్లదిన్నె పంచాయతీ వెలుగొండ శ్రీవెంకటేశ్వరస్వామి సన్నిధిలో తిరుణాల సందర్భంగా ఏర్పాటు చేసిన విద్యుత్ ప్రభపై మాట్లాడారు. భవిష్యత్తు వైసిపిదేనని, ఎవరు అధైర్య పడవద్దని అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు వరగబెట్టిందేమీ లేదని, ఇచ్చిన హామీలు నెరవేర్చటంలో విఫలం అయ్యారని అన్నారు. సూపర్ సిక్స్ పథకాల్లో పింఛన్ తప్ప మిగతా పథకాలేవీ నెరవేర్చలేదని ఆరోపించారు. గత జగనన్న ప్రభుత్వంలో అన్ని పథకాలు తూచా తప్పకుండా అందజేసినట్లు గుర్తు చేశారు. విద్యుత్ బిల్లులు పెంపు, ఇసుక, మద్యం ధరలు తగ్గిస్తానని చెప్పి నేడు అధిక బారాలు వేయటంతో ప్రజలు గగ్గోలు పెడుతున్నారని అన్నారు. అన్నదాత సుఖీభవ, నిరుద్యోగ భృతి ఇప్పటికీ అమలు చేయలేదని అన్నారు. అధికారం ఉన్నా లేకున్నా ఎప్పుడు ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణ, జడ్‌పిటిసి అక్కిదాసరి ఏడుకొండలు, వైసిపి మండల కన్వీనర్ మోరా శంకర్‌రెడ్డి, ఆర్యవైశ్య సంఘం మాజీ మండల అధ్యక్షులు గర్రె శ్రీనివాసులు, మునగపాడు, వెలిగండ్ల, గనివెనపాడు సర్పంచులు పార్లపల్లి సిద్దాభి, నబి, పాతకోట వెంకటరెడ్డి, పాలూరి లక్ష్మీ వెంకటేశ్వర్లు, రేగడపల్లి సింగిల్ విండో అధ్యక్షులు కామసాని వెంకటేశ్వర్‌రెడ్డి, ఎస్సీ నాయకులు సిహెచ్ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

# పశ్చిమ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తాం

### శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి

**ప్రజాశక్తి-కొనకనమిట్ల**

వెనుకబడిన పశ్చిమ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేసి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసినందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, మార్కాపురం కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేసి నిరుద్యోగ సమస్యను రూపుమాపేందుకు చర్యలు తీసుకుంటామని మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి అన్నారు. టిడిపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విద్యుత్ ప్రభలపై ఆయన మాట్లాడుతూ పశ్చిమ ప్రాంత ప్రజలను వైసీపీ ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపించారు. వెలుగొండ ప్రాజెక్టును తామే పూర్తి చేశామని, నీటిని విడుదల చేస్తున్నామని ఎంతో ఆర్భాటంగా ప్రాజెక్టును ప్రారంభించి జాతికి అంకితం చేసి ఈ ప్రాంత ప్రజానీకాన్ని అన్ని విధాలుగా వైసిపి మోసం చేసిందని విమర్శించారు. వైసిపి ఐదేళ్ల పాలన ముగుస్తున్న తరుణంలో ఆర్భాటంగా హడావుడి చేసి అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టును జాతికి అంకితం చేయటం సిగ్గుచేటని అన్నారు. ప్రాజెక్టు పూర్తి కావాలంటే రూ.4వేల కోట్ల నిధులతో మూడేళ్ళ నిర్విరామంగా పనులు చేస్తే తప్ప పూర్తి కాదన్నారు. ఈ ప్రాంత ప్రజానీకాన్ని మోసం చేసి తానే పూర్తి చేశాననీ జాతికి అంకితం చేయడం ఎంత దారుణమో ప్రజలు గమనించాలని కోరారు. ఈ ప్రాజెక్టును 1996లో అప్పటి



టిడిపి ప్రభపై మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

టిడిపి ప్రభుత్వంలోనే చంద్రబాబునాయుడు శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు. ఈ ప్రాజెక్టును తామే పూర్తి చేసి పశ్చిమ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయటమే తన ముందు ఉన్న కర్తవమన్నారు. విద్యార్థి, యువతను మోసం చేసి ఫీజు పోరని ధర్నాలు చేయటం సిగ్గుచేటు అన్నారు. త్వరలోనే కూటమి ప్రభుత్వం మెగా డీఎస్సీని నిర్వహించి ఉద్యోగాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం తమ ప్రభుత్వం నిరంతరం పాటుపడుతుందని అన్నారు. ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో మూడు సీట్లకు గాను రెండు బీసీలకు, ఒకటి ఎస్సీలకు కేటాయించిన ఘనత టిడిపికే దక్కుతుందన్నారు. పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అన్నారు. తాము అధికారంలోకి వచ్చిన ఏడు నెలల్లో సిసి రోడ్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. మండలంలో అనేక అక్రమాలు, అవినీతి, భూ కబ్జాలు జరిగాయని గుర్తు చేశారు. పింఛన్ లబ్ధిదారులను వైసిపి మోసం చేసిందని అన్నారు. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత రూ.3వేలు ఉన్న పింఛన్‌ను ఒక్కసారే రూ.4వేలకు పెంచి ప్రతి నెల ఒకటో తారీకున సచివాలయ సిబ్బంది ఇంటికి వెళ్లి లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ మూరబోయిన బాబురావు, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి కామసాని రామిరెడ్డి, మాజీ కన్వీనర్లు తాతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, కనకం నరసింహం, గొట్లగట్టు సర్పంచ్ పెరికే సుఖ్‌దేవ్, వెలుగొండ ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ కుందురు కాశిరెడ్డి, బిసి సెల్ నాయకులు అంకాల రోశయ్య, మార్కాపురం మాజీ మున్సిపల్ చైర్మన్ వక్కలగడ్డ మల్లికార్జున్, తర్లుపాడు మాజీ ఎంపీపీ ఏసుదాసు, కాట్రగుంట మాజీ ఎంపిటీసీ కందేర నాసరయ్య, ఎన్ భీమాంజనేయరెడ్డి, టిడిపి నాయకులు జవ్వాజి భాషాపతి నాయుడు, మండల మాజీ ఉపాధ్యక్షులు సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి, వేంపాటి శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

## కలెక్టర్ అన్సారియాకు అభినందనలు

**ప్రజాశక్తి-దర్శి**

రెండు రోజుల క్రితం కలెక్టర్ ఎ తమీమ్ అన్సారియాకు జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మకమైన 'స్కోచ్ అవార్డు' లభించింది. ఈ సందర్భంగా ఒంగోలు ప్రకాశం భవన్‌లోని కలెక్టర్ చాంబర్లో 'స్కోచ్ అవార్డుకు ఎంపికైన కలెక్టర్ తమీమ్ అన్సారియాను ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎగ్జికూటివ్ మెంబర్, మానవత స్వచ్ఛంద సేవాసంస్థ కన్వీనర్ కపురం శ్రీనివాసరెడ్డి, మానవత సంస్థ దర్శి కోశాధికారి గొర్రెపాటి వేణులు పుష్పగుచ్ఛం అందజేసి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. జిల్లాలో బాల్య వివాహాలు నివారించి, బంగారు బాల్యానికి బాటలు వేసేలా ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టి గ్రామీణ ప్రాంతవాసులైన నిరక్షరాస్యులను చైతన్యవంతులను చేసే ప్రయత్నంలో చాలా వరకు బాల్య వివాహాలు



కలెక్టర్‌ను అభినందిస్తున్న కపురం శ్రీనివాసరెడ్డి

నివారణ చేయగలిగినందుకు జాతీయ స్థాయిలో అవార్డుకు ఎంపికైనట్లు తెలిపారు. ఢిల్లీలో స్కోచ్ అవార్డు అందుకోబోతున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదర్శవంతురాలిగా నిలుస్తారని కొనియాడారు.

## సోలార్ ప్యానల్స్ చోరీతో రైతుల ఆందోళన

**ప్రజాశక్తి-కొనకనమిట్ల**

మండల కేంద్రం కొనకనమిట్ల గ్రామానికి చెందిన ఇరువురి రైతులకు సంబంధించిన సోలార్ ప్లేట్ల పేనల్స్ శనివారం రాత్రి చోరీకి గురయ్యాయని రైతులు వేంపాటి వెంకటరెడ్డి, వేంపాటి వెంకటేశ్వర్లు ఆదివారం తెలిపారు. తమ పొలాల్లో పొగాకు పంట సాగులో ఉందని, దొంగలు సోలార్ ప్లేట్స్ అపహరించకపోవడంతో పంట పూర్తిగా దెబ్బతినే ప్రమాదం ఉందని రైతులు లబోదిబో అంటున్నారు. వర్షాభావ పరిస్థితుల వల్ల ప్రస్తుతం పంటను కాపాడుకోవడం కత్తి మీద సాములా తయారైందని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో సోలార్ ప్యానెల్స్ చోరీకి గురికావడం బాధగా ఉందని ఆవేదన వ్యకం చేశారు. ఇప్పటికిప్పుడు పెద్ద మొత్తంలో చెల్లించి మరలా సోలార్ ప్యానెల్స్ బిగించుకోవాలంటే సాధ్యం కాని పరిస్థితి అన్నారు. ఒక్కొక్క దాని విలువ సుమారు రూ.లక్ష పైగా ఉంటుందని, రెండు కలిపి రూ.2లక్షల



అపహరణకు గురైన సోలార్ ప్లేట్స్‌ను చూపుతున్న రైతు

పైగా ఉంటుందని రైతులు తెలిపారు. చోరీకి గురైన విషయాన్ని స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ టి రాజ్‌కుమార్‌కు తెలియజేయగా ఆయన సంఘటన స్థలానికి వెళ్లి చోరీకి గురైన సోలార్‌ను నిష్ఠంగా పరిశీలించారు. అనంతరం రైతులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## గుండెపోటుతో పంచాయతీ కార్యదర్శి మృతి

**ప్రజాశక్తి-కొనకనమిట్ల**

మండలంలోని పెదారికట్ల పంచాయతీ కార్యదర్శి పొదిలి ప్రసాద్ (56) శనివారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారని బంధువులు ఆదివారం తెలిపారు. మృతునికి భార్య, ఇరువురు సంతానం ఉన్నారు. ఆయన కొనకనమిట్ల మండలంలోని మునగపాడు, వెలిగండ్ల,



కార్యదర్శి ప్రసాద్ (56)

సిద్దవరం, గొట్లగట్టు పంచాయతీల్లో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించి గుర్తింపు పొందారు. ఎంపిడిఓ డి ఈశ్వరమ్మ, శ్రీదేవి, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది ప్రసాద్ మృతికి సంతాపం తెలిపారు. ఆయా పంచాయితీల్లో ప్రజలకు అందుబాటులో ఉండి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.



మాట్లాడుతున్న ప్రశాంతి కరస్పాండెంట్ వెంకటేశ్వర్లు

## విద్యార్థులు సృజనాత్మకతను పెంచుకోవాలి

**ప్రజాశక్తి-దర్శి**

విద్యార్థులు సృజనాత్మకతను పెంపొందించుకొని క్రమశిక్షణతో చదివి రాణించాలని ప్రశాంత విద్యా సంస్థల కరస్పాండెంట్ ఎస్ వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక పుట్ట బజారులోని ప్రశాంత విద్యా సంస్థల్లోని స్టెప్ ఆడిటోరియంలో విద్యార్థులకు ఆదివారం వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు దైనందిక జీవితంలో ఎవరి పని వారు క్రమశిక్షణతో చేసుకొని ముందుకు సాగాలన్నారు. సృజనాత్మకత పెంపొందించుకోవాలని కోరారు. ప్రతిరోజు మంచి అలవాట్లతో ముందుకు సాగాలని అన్నారు. పిల్లల బంగారు భవిష్యత్తు కోసం విద్యార్థి దశలోనే మంచి అలవాట్లు పెంపొందించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా విశ్రాంతి ప్రధానోపాధ్యాయులు ఎన్‌సిహెచ్‌ఎన్ సుబ్బారావు, రెడ్ క్రాస్ సభ్యులు కపురం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పాఠశాల నెలకొల్పిన దగ్గర నుండి నేటి వరకు ప్రశాంత విద్యార్థులు ఎంతో గొప్పగా చదివి డాక్టర్లుగా, ఇంజనీర్లుగా స్థిరపడ్డారని అన్నారు. అందుకు పాఠశాల్లో విద్యా బోధనే కారణమని అన్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ వెంకటేశ్వర్లను అభినందించారు. జిల్లా క్రాఫ్ట్ టీచర్ ఎం నాగేశ్వరి విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రకృతిని కాపాడుకోవడం మనందరి బాధ్యత

**ప్రజాశక్తి-తాళ్ళూరు**

మన భవిష్యత్తును రక్షించేం దుకు ప్రకృతిని మన మందరం రక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వ్యవసాయ అధికారి బి ప్రసాదరావు అన్నా రు. ప్రపంచ వాతావరణ దినో త్సవం సందర్భంగా నేలను, నీటి ని, వాతావరణాన్ని, జీవుల మనుడను, ప్రకృతి సహజ స్థితిని కాపాడుకుంటూ భావితరాలకు అందించడానికి వాతావరణ సంరక్షణ మనందరి కర్తవ్యంగా భావించాలన్నారు.

# బాలికల సంరక్షణ మనందరి బాధ్యత

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి భారతి**

**ప్రజాశక్తి-శింగరాయకొండ**

బాలికల సంరక్షణ మనందరి బాధ్యత అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ భారతి అన్నారు. హైకోర్టు ఆదేశాల మేర కు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ది ప్రొటెక్షన్ అఫ్ చిల్డ్రన్ ఫ్రం సెక్సువల్ ఆఫెన్స్ చట్టంపై ఆదివారం పాకల పంచా యతీ పరిధిలోని పల్లిపాలెంలో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.భారతి మాట్లాడుతూ బాలలపై జరిగే నేరాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవా లన్నారు. 18 సంవత్సరాల లోపు పిల్లలపై తప్పు చేసిన వా రికి శిక్ష పడితే నేరస్తులు భయపడతారన్నారు. గ్రామస్థాయి లో పిల్లల విషయంలో తప్పు చేసిన వారిపై పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. అంతేకానీ పెద్దల సమక్షంలో సెటిల్మెంట్లు నిర్వహించి నేరస్తుని విడిచిపెట్టకూడదన్నారు. కుటుంబంలో ఆడపిల్లలు చదువుకొని ఉద్యోగం చేస్తూ




మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి భారతి

లేదా స్వతంత్రంగా జీవనోపాధి కల్పించుకోవడం వలన ఆర్థిక స్వావలంబన ఏర్పడుతుందన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి హేమలత ఫోక్సో చట్టము పరిధిలో నేరస్తులకి విధించే శిక్షలను వివరించారు. జిల్లాస్థాయిలో ప్రత్యేక ఫోక్సో కోర్టు ఉంటుందని, బాధిత బాలలకు వారి మనసు నొచ్చుకోకుండా కుటుంబ వాతావరణం కల్పించి సున్నితంగా విచారిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి తహశీల్దార్ టి.రవి అధ్యక్షత వహించగా న్యాయమూర్తులు బాలాజీ, నిఖిల్ రెడ్డి, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సిహెచ్ హజరత్తయ్య, న్యాయవాదులు బక్క ముంతల వెంకటేశ్వర్లు, పంతగాని వెంకటేశ్వర్లు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చొరవతో రోడ్డు సమస్యకు పరిష్కారం

**ఏళ్లుగా రోడ్డు లేక ఇబ్బందులు పడిన వైనం**

**హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్థులు**

**ప్రజాశక్తి-భట్టిప్రోలు**

ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఎన్నో ఏళ్లుగా గుంటలు పడిన రహదారి తో ఎదుర్కొంటున్న ప్రజా సమస్యను ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు చొరవతో పరిష్కారం అయిందని పల్లికోన ఎంపిటీసీ దున్న తిరుపతి బాబు అన్నారు. గత వైసిపీ ప్రభుత్వం పాలనలో రహదారులు అధ్వాన స్థితికి చేరి ప్రయాణానికి తీవ్ర ఆటంకంగా మారాయన్నారు. దీంతో ప్రమాదాలకు గురయ్యారని ఈ సమస్యను ఎన్నికల ప్రచారంలో పల్లికోన కోనేటిపురం, సూరేపల్లి తదితర గ్రామస్తులు ఆనందబాబు దృష్టికి తీసుకురాగా ప్రభుత్వ అధికారం చేపట్టిన వెంటనే ఈ రహదారి అభివృద్ధికి చర్యలు తీసు కుంటానని ఆనాడు ఆనందబాబు హామీ ఇచ్చా రని తెలిపారు. ఆ హామీ మేరకు ఈ మార్గంలో రహదారి సమస్యను పరిష్కరించడం జరిగింద న్నారు. ముఖ్యంగా ఇదే మార్గంలో కోనేటిపురం గ్రామం వద్ద రహదారిపై పెద్ద, పెద్ద గుంటలు



నిర్మాణం పూర్తయిన రోడ్డు

ఏర్పడి వాహనాలు ప్రమాదానికి గురైన ఘట నలు కూడా ఉన్నాయన్నారు. భట్టిప్రోలు నుంచి రేపల్లె వరకు రహదారి పూర్తిస్థాయిలో అభివృద్ధి జరగటంతో నేడు ప్రయాణికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్యే ఆనందబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.




చలివేంద్రం ప్రారంభిస్తున్న దృశ్యం

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

**ప్రజాశక్తి-మార్కాపురం**

స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ మార్కాపురం శాఖ ఆధ్వర్యంలో చార్టర్ స్వీకరణ కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి లయన్స్ క్లబ్ మార్కాపురం శాఖ అధ్యక్షుడు టివి రామకృష్ణారావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా లయన్స్ జిల్లా గవర్నర్ పి గోపీచంద్, క్యాబినెట్ సెక్రటరీ వివి సుబ్బయ్య, జిఎస్‌టి కోఆర్డినేటర్ ఎస్ వెంకటేశ్వర్లు, రీజనల్ చైర్మన్ పులి శ్రీనివాస ప్రసాద్ పాల్గొన్నారు. చార్టర్ స్వీకరణ లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ గోపీచంద్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ నియమాల పట్ల పౌరులను జాగ్రత్తలు, ట్రాఫిక్ నియమావళి, నియమాలను అతిక్రమించిన యెడల జరిగే నష్ట పరిణామాలను తెలియచేస్తూ బ్రోచర్ ఆవిష్కరించారు. పౌరులు ట్రాఫిక్ నియంత్రణలో సహకరించాలని లయన్స్ క్లబ్ కోరింది. ఇదే సందర్భంగా పాదరక్షలు మరమ్మతులు చేసే శ్రీరామ్ జయరావు అనే చేతివృత్తి కార్మికునికి ఎండను తట్టుకునే విధంగా లయన్స్ క్లబ్ గొడుగులను బహూకరించింది. స్థానిక నెహ్రూ బజారులోని నటరాజ్ హోటల్ ఎదురుగా ఉన్న రాచపూడి పుల్లయ్య ట్రస్ట్‌భవన్ ఆవరణలో లయన్స్‌క్లబ్ మార్కాపురం శాఖ తరపున వేసవి కాలంలో ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని జిల్లా గవర్నర్ గోపీచంద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు రామకృష్ణారావు, కోశాధికారి బివి రంగయ్య, ఉపాధ్యక్షులు రవ్వా హరనాథ్‌బాబు, భూపని కాశయ్య, విజయరావు, వెంకట నరసింహారావు, కశ్శెట్టి జగన్ పాల్గొన్నారు.

## నేటి నుంచి అంగన్‌వాడీలకు శిక్షణ

**ప్రజాశక్తి-మార్కాపురం**

అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతం కోసం ఈ నెల 24వ తేదీ నుంచి 26వ తేదీ వరకు మూడు రోజుల పాటు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఐసిడిఎస్ మార్కాపురం ప్రాజెక్టు సిడిపిఒ బి సుశీలాదేవి ఆదివారం తెలిపారు. తర్లుపాడు మండలం కలుజువ్వలపాడు ఉన్నత పాఠశాల లో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పోషన్-బి, పడాయి-బీపై శిక్షణ జరుగుతుంద న్నారు. ఈ శిక్షణలకు ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలు తప్పక హాజరు కావాలని ఆమె విజ్ఞప్తి చేశారు

## టీడీపీ నాయకుడు మనోహర్‌కు నివాళి

**ప్రజాశక్తి-చిన్నగంజాం**

టీడీపీ సీనియర్ నేత, చింతగుంపల ఉప సర్పంచ్ బెజ్జం మనోహర్ పార్థివదేహానికి ఆదివారం మండల పార్టీ అధ్యక్షులు పొద వీరయ్య నాయుడు, హనుమంతరావు, తెలుగు యువత ప్రధాన కార్యదర్శి నాగరాజ్, సర్పంచ్ ఏలూరి క్యాంప్ కార్యాలయం ప్రతినిధులు కొమ్మినేని వెంకట్, అఖిల్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మనోహర్ కుటుంబానికి టీడీపీ అండగా ఉంటుందన్నారు. మనోహర్ మృతి తెలుగుదేశం పార్టీకి ఆయన కుటుంబ సభ్యులకు తీరని లోటన్నారు.

## విద్యార్థికి ఆర్థిక సాయం అందజేత

**ప్రజాశక్తి-యర్రగొండపాలెం**

పాలుట్ల గిరిజన గ్రామానికి చెందిన నూన్సావత్ మల్లేష్ నాయక్ అనే సుగాలి గిరిజన విద్యార్థి నీట్‌లో అత్యుత్తమ మార్కులు సాధించి ఏలూరులోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ సీటు సాధించాడు. మొదటి సంవత్సరంలో చేరి చదువుతున్నాడు. తల్లిదండ్రులు వారికున్న కొద్దిపాటి పొలాన్ని సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. దీంతో ఎంబిబిఎస్ చదువుతున్న మల్లేష్ నాయక్‌కు ఆర్థిక చేయూత అందించేందుకు నాయక్ సేవా సంఘం ముందుకొచ్చింది. ఆదివారం యర్రగొండపాలెం పట్టణంలోని నాయక్ సేవా సంఘం కార్యాలయంలో గిరిజన వైద్య విద్యార్థి నూన్సావత్ మల్లేష్ నాయక్‌కు రూ.15 వేలు ఆర్థిక సాయాన్ని మండల విద్యాశాఖాధికారి-2 ఎస్ మల్లు నాయక్ అందజేశారు. ఈ సందర్భంగా నాయక్ సేవా సంఘం కన్వీనర్ కాంతారావు నాయక్ మాట్లాడుతూ మట్టిలో మాణిక్యాల్లాంటి గిరిజన విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు హేమ్లా నాయక్, కృష్ణమూర్తి నాయక్, దీప్లా రాయక్, కాశివిశ్వనాద్, బి.వెంకట్ నాయక్, సోమా నాయక్, రాంబాబు, రవి నాయక్, పాలుట్ల సర్పంచ్ సురేష్ నాయక్, ప్రభాకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## హరి ప్రసాద్‌కు ఎమ్మెల్యే పరామర్శ

**ప్రజాశక్తి-కొల్లూరు**

కొల్లూరు మండలంలోని క్రాప గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు కొగంటి హరిప్రసాద్ అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ హాస్పటల్‌లో చికిత్స తీసుకుని విశ్రాంతి తీసుకుంటున్నారు. ఆదివారం ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు హరిప్రసాద్‌ను పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## పులి వెంకట్రావుకు ఎమ్మెల్యే నివాళి

**ప్రజాశక్తి-వేటపాలెం**

మండల పరిధిలోని పాపాయిపాలెంకు చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు పులి వెంకట్రావు దశదినకర్మకు ఆదివారం ఎమ్మెల్యే కొండయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా పులి వెంకట్రావు చిత్రపటానికి నివాళులు అర్పించారు.

# పద్యకవి లక్ష్మీనరసింహారావుకు సన్మానం

**ప్రజాశక్తి-అద్దంకి**

పుట్టంరాజు కళాక్షేత్రంలో జరిగిన పుట్టంరాజు బుల్లెయ్య, రామలక్ష్మమ్మల విశిష్ట సాహిత్య పురస్కారం 2025 ప్రదానోత్సవంలో చదలవాడ లక్ష్మీనరసింహారావుని ఘనంగా సన్మానించారు. డా.నాగభైరవ ఆదినారాయణ సభకు అధ్యక్షత వహించారు. చదలవాడ లక్ష్మీనరసింహారావు పద్య ప్రక్రియకు చేసిన సేవలను ఆదినారాయణ కొనియాడారు. తెలుగు సాహిత్యంలో పద్యానికి పునఃప్రతిష్ఠను తెచ్చే గొప్ప కర్తవ్యాన్ని ఆయన నిర్వర్తిస్తున్నారన్నారు. అలాగే చదలవాడ వారు పద్య కవులను ప్రోత్సహించడానికి పద్యసభలను నిర్వహిస్తూ, పద్యకవిత్వానికి ఉన్న ఆదరణను మరింత విస్తృతం చేసేందుకు నిరంతర కృషి చేస్తున్నట్లు ఆయన ప్రశంసించారు. ఈ సాహిత్య పురస్కారాన్ని పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి, శైలజ ట్రస్టు తరపున అందిస్తూ, పురస్కారద్రవ్యం కింద రూ.5 వేలు, పట్టుబట్టలు, సన్మానపత్రం, జ్ఞాపిక అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సాహిత్య విమర్శకులు డా. యు. దేవపాలన, పోలూరి వెంకటశివరామ ప్రసాదు, శ్రీమాన్ నారాయణం బాలసుబ్రహ్మణ్యం, గాడేపల్లి దివాకర దత్తు తదితరులు చదలవాడ రచనలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సాహితీకౌముది సంస్థ గౌరవాధ్యక్షుడు వారణాసి రఘురామశర్మ, కార్యదర్శి కె.వి.పోలిరెడ్డి, కడియం పాపారావు, కె. సుబ్బారావు, నిమ్మరాజు నాగేశ్వరరావు, కొండకావూరి కుమార్, ఆర్.రాజ శేఖర్, కూరపాటి రామకోటేశ్వరరావు, చదలవాడ నృసింహ ప్రసాదు, పాటిబండ్ల శ్రీమన్నారాయణ, కొప్పరపు శ్రీనివాస రావు, ఆర్‌వి రాఘవరావు, రామాచారి, దేనువకొండ సుబ్బారావు, అంగలకుర్తి ప్రసాదు, పీసీహెచ్ కోటయ్య, కందికట్ల సత్యం, అద్దంకి నాగేశ్వరరావు, జి.శేషగిరి రావు, బాలు, కంభంపాటి రామ్మోహనరావు, సభాస్రమట్టు రాము, మలాది శ్రీనివాసరావు పాల్గొన్నారు.



కవి చదలవాడ లక్ష్మీనరసింహారావును సన్మానిస్తున్న దృశ్యం

## కమ్యూనిస్టు నాయకుడు శ్రీధర్‌కు నివాళి

**ప్రజాశక్తి-బాపట్ల**

సీపిఐ సీనియర్ నాయకుడు జె.బి.శ్రీధర్ (68) గుండెపోటుతో ఆదివారం మృతి చెందారు. ఈయన మృతి పట్ల సిపిఎం పార్టీ జిల్లా కమిటీ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేసింది. పార్టీ కార్యకర్తలు నాయకులు విప్లవ జోహార్లు అర్పించారు. ఐదు దశాబ్దాల పాటు కమ్యూనిస్టు పార్టీ ఉద్యమాలే ఊపిరిగా జీవన ప్రస్థానాన్ని కొనసాగించిన ఆయన పార్టీ క్రియాశీలక రాజకీయాల్లో ఒక ప్రధాన భూమిక పోషించారని పలువురు కొనియాడారు. బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ శ్రీధర్ కుటుంబ సభ్యులకు రూ.50 వేల ఆర్థిక సాయాన్ని అంద జేశారు. ఫ్రెండ్స్ ఆర్గనైజేషన్ నిర్వాహకులు వేజెండ్ల శ్రీనివాసరావు, బండ్రెడ్డి గోపి ఆధ్వర్యం లో రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని శ్రీధర్ కు టుంబ సభ్యులకి అందజేశారు. సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, మాజీ శాసనమండలి సభ్యులు విల్సన్, పార్టీ సీనియర్ నాయకులు జంగాల అజయ్ కుమార్, జిల్లా సిపిఐ కార్యదర్శి తన్నీరు సింగరకొండ,



శ్రీధర్ (ఫైల్)

మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు మేకల ప్రసాద్, బాపట్ల ఎంపీపీ చిన్న పోతుల హరిబాబు, వైసిపి నాయకులు గవిని కృష్ణమూర్తి, కాగిత సుధీర్ బాబు, జోగి రాజా, కొక్కిలిగడ్డ చెంచయ్య తదితరులు శ్రీధర్ మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

**శ్రీధర్ మృతి ఉద్యమాలకు తీరని లోటు: సిపిఎం జిల్లా కార్యదర్శి గంగయ్య**

బాపట్ల ప్రాంత ప్రజా సమస్యలపై అలుపెరు గని పోరాటం సాగించిన సిపిఐ నాయకులు జేబీ శ్రీధర్ మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటని సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్. గంగయ్య అన్నారు. బాపట్ల జిల్లా ఏర్పాటుక శ్రీధర్‌తో కలిసి ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ తరపున అనేక ప్రజా ఉద్యమాల్లో పాల్గొన్నామన్నారు. సిపిఎం తరపున సంతాపం తెలిపిన వారిలో నూతలపాటి కోటేశ్వరరావు, సుభాషిణి, కె.నాగేశ్వరరావు, వై.భాస్కరరావు, శరత్ తదితరులు ఉన్నారు.

# వన్యప్రాణుల సంరక్షణకు చర్యలు

- అరుదైన ఆలివ్ రిడ్లీ తాబేళ్ల పునరుత్పత్తికి ఏర్పాట్లు..
- ఐదు ప్రాంతాల్లో ఎంక్లోజర్లు..
- డిప్యూటీ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ కె.వినోద్‌కుమార్

**ప్రజాశక్తి-ఒంగోలు సిటీ**

వన్యప్రాణుల సంరక్షణకు చర్యలు చేపడుతున్నామని, అందులో భాగంగా అరుదైన ఆలివ్ రిడ్లీల (సముద్ర తాబేళ్ల) పునరుత్పత్తికి విస్తృతమైన చర్యలు చేపట్టినట్లు డిప్యూటీ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ కె.వినోద్‌కుమార్ తెలిపారు. ప్రపంచంలోనే అరుదైన ఈ జాతిని సంరక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పటిష్టమైన చర్యలు పేర్కొందని వివరించారు. జిల్లా తీరప్రాంతంలో పలుచోట్ల ఈ తాబేళ్లు గుడ్లు పెట్టి తిరిగి సముద్రంలోకి వెళుతుంటాయని, ఏటా ప్రపంచ నలుమూలల నుంచి ఆలివ్ రిడ్లీ తాబేళ్లు ఈ ప్రాంతాలకు వస్తుంటాయని చెప్పారు. అటవీశాఖ యంత్రాంగం అవి వదిలి వెళ్లిన గుడ్లను అపురూపంగా సంరక్షిస్తున్నారని పేర్కొన్నారు. అవి పిల్లలుగా మారిన తరువాత సముద్రంలోకి వదులుతున్నారని చెప్పారు. వన్యప్రాణుల సంరక్షణకు తీసుకుంటున్న చర్యలను 'ప్రజాశక్తి' ముఖాముఖిలో డిఎఫ్ఓ వినోద్‌కుమార్ వివరించారు.

**'అమ్మ ఒడి'లా అయిదు ప్రాంతాల్లో..**

ప్రతి ఏటా జనవరి నుంచి మేనెల వరకు ఈ తాబేళ్ళు తీర ప్రాంతంలో గుడ్లు పెడతాయి. తాబేళ్ళు గుడ్లు పొదిగిన అవాసాలు గుర్తించిన కొందరు వ్యక్తులు దోచుకోవడం, కుక్కలు, నక్కలు వంటి జంతువులు గుడ్లను తినేయకుండా అటవీశాఖ కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసింది. ప్రతి ఏటా తాబేలు గుడ్లు పెట్టే ప్రాంతాలు నాగు లుప్పలపాడు, కొత్తపట్నం, సింగరాయ కొండ మండలాల్లోని పోతయ్య గారి పట్టపుపాలెం, ఈతముక్కల, పిన్నివారి పాలెం, చింతాయగారిపాలెం, చిన్నంగారి పాలెం వంటి చోట్ల తాబేలు పునరుత్పత్తి ప్రక్రియ సజావుగా సాగేందుకు అటవీ అధికారులు భద్రత శిబిరాలు ఏర్పాటు చేశారు. గుడ్లు పొదిగేందుకు ఇసుక గూళ్ళు(నెస్ట్) అమర్చి, వెదురు జాలీలతో రక్షణ కల్పిస్తున్నారు. ఆలివ్ రిడ్లీలు(తాబేళ్ళు) గుడ్లు పెట్టే తీరాన్ని శుభ్రపరచడం, గుడ్లను సేకరించి రెండు గంటలలోగా కృత్రిమంగా ఏర్పాటు చేసిన 'అమ్మ ఒడి వంటి ఎంక్లోజర్ల' లో భద్రపరుస్తున్నారు. గుడ్లు పొదిగేందుకు అనువైన టెంపరేచర్ ఉండేలా సాంకేతిక వ్యవస్థ ను అటవీ శాఖ పర్యవేక్షిస్తుంది. ఇసుక లోపల ఉన్న గుడ్లను వీధికుక్కలు, నక్కలు తినేయకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. గుడ్లు పొదిగి పిల్లలుగా మారిన తరువాత ఆలివ్ రిడ్లీలు సముద్రంలో ఎంతదూరం వెళుతున్నాయి? మళ్లీ ఎప్పుడు తీరానికి వస్తున్నాయి? అనేది తెలుసుకునేందుకు వాటిలో కొన్నింటికి జియో ట్యాగ్లు అమర్చనున్నారు.




**అయిదు ప్రాంతాల్లో 704..**

గత రెండు నెలలుగా (ఫిబ్రవరి నుంచి) ఈ అయిదు ప్రాంతాలలో ఏర్పాటు చేసిన ఇంక్లోజర్లలో పోతయ్య గారి పట్టపాలెం 9 నెస్ట్ నుంచి 1102 ఎగ్స్, ఈతముక్కల 26 నుంచి 2943, పిన్నివారిపాలెం 50 నుంచి 5806, చింతాయగారిపాలెం 17 నుంచి 1864, చిన్నంగారిపాలెం 32 నుంచి 3853, మొత్తం 134 ఇంకుబేటర్ల నుంచి 15,568 గుడ్లను పొదిగించారు. కాగా ఈతముక్కల 2 ఇంకుబేటర్ల నుంచి 180, పిన్ని వారి పాలెం 2 నుంచి 136, చింతాయ గారి పల్లి ఒకటి నుంచి 75, చిన్నంగారి పాలెం 3నుంచి 313 మొత్తం ఎనిమిది ఇంకుబేటర్ల నుంచి 704 తాబేళ్ళు పునరుత్పత్తి జరిగాయి.

**ట్రీ ఫౌండేషన్ సహకారం..**

రిడ్లీ తాబేళ్ల సంరక్షణ ప్రక్రియలో అటవీ శాఖ సిబ్బంది నిరంతర పర్యవేక్షణ తో పాటు ట్రీ ఫౌండేషన్ స్వచ్ఛంద సేవ సంస్థ సంపూర్ణ సహకారం అందిస్తోంది. గుడ్ల సేకరణ, వాటి పరిసరాల పరిశుభ్రత, గుడ్లను పొదిగించటం, పిల్లల సంరక్షణ, పిల్లలను సముద్రంలో విడిచిపెట్టడం వంటి ప్రక్రియలో. ట్రీ ఫౌండేషన్ సంస్థ సహకారం అందిస్తుంది. దీనికి తోడు ఫారెస్ట్ గార్డ్స్, వన సంరక్షణ సమితులు, సాగర్ మిత్రలు, ఫిషరీస్ అసోసియేషన్, స్థానిక మత్స్యకారులు, మత్స్యకార సంఘాలు సహకారం అందిస్తున్నాయి

**రిడ్లీ జాతి రక్షణకు చర్యలు**

అనేక కారణాల వల్ల ఆలివ్ రిడ్లీ జాతి తాబేళ్ళ అంతరించిపోతున్నట్లు శాస్త్రవేత్తలు చెబుతున్నారు. సముద్ర కాలుష్యం, చేపల వేట వలలకు చిక్కడం, వీటి గుడ్లను అపహరించడం, పడవలు గుడ్లపై ఎక్కడం, మాంసం కోసం తాబేళ్లను వధించడం వంటి చర్యల కారణంగా వీటి సంఖ్య పడిపోతోంది. అందుకే వీటిని రక్షించడం కోసం జిల్లా కలెక్టర్ సహకారంతో అటవీశాఖతో పాటు మత్స్యశాఖ, మెరైన్ శాఖ, కోస్ట్ గార్డులు, మత్స్య సహకార సంఘాలు, స్థానికులతో చర్చించి కట్టుదిట్టమైన చర్యలు చేపట్టడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

## వైవి.సుబ్బారెడ్డి కి బూచేపల్లి పరామర్శ

**ప్రజాశక్తి-ఒంగోలు సిటీ**



సుబ్బారెడ్డితో మాట్లాడుతున్న బూచేపల్లి

రాజ్యసభ సభ్యులు సుబ్బారెడ్డి, కుటుంబ సభ్యులను దర్శి శాసన సభ్యులు ప్రకాశం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ బూచే పల్లి శివప్రసాదరెడ్డి ఆది వారం పరామర్శించా రు. ఇటీవల సుబ్బారెడ్డి మాతృమూర్తి పిచ్చమ్మ మృతి చెందిన విషయం తెలిసిందే. కాగా ఆదివారం నాడు శివప్రసాద్‌రెడ్డి వారి నివాసానికి వెళ్లి వైవి సుబ్బారెడ్డి, ఆయన సోదరుడు భద్రారెడ్డి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట ఒంగోలు ఇన్‌ఛార్జి చుండూరి రవిబాబు తదితరులు ఉన్నారు.

## ఒంగోలులో సిపిఐ రాష్ట్ర మహాసభలు

**రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య వెల్లడి**

**ప్రజాశక్తి-ఒంగోలు సిటీ**

ఒంగోలులో భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర మహాసభలు ఆగస్టులో నిర్వహిస్తున్నట్లు సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య పేర్కొన్నారు. ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఈశ్వరయ్య మాట్లాడారు. వంద సంవత్సరాల ఉద్యమ చరిత్ర గలిగిన సిపిఐ రాష్ట్ర మహాసభల నిర్వహణకు ఒంగోలు సిద్ధమవుతుందన్నారు. నగరంలో గత ప్రభుత్వం మంజూరు చేసిన 22వేల ఇళ్ల పట్టాల లబ్ధిదారుల పక్షాన ఏప్రిల్ 10న ఉద్యమం చేపడతామని ఆయన ప్రకటించారు. కార్యక్రమానికి రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ హాజరవుతారన్నారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం ఎల్ నారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ వెంకట్రావు, ఒంగోలు నగర కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, డి శ్రీనివాస్, అందె నా సరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఒంగోలులో ఇఎస్ఐ హాస్పిటల్‌ను స్థాపించాలి

**ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్**

ఉద్యోగులు, కార్మికులు, కార్మిక సంఘాల అభ్యర్ధన మేరకు ఒంగోలులో ఈఎస్ఐ హాస్పిటల్‌ను స్థాపించాలని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి కోరారు. ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల ప్రశ్నోత్తరాల సమయంలో ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో 26 జిల్లాలు ఉండగా, కేవలం 12 జిల్లాలలో మాత్రమే ఈఎస్ఐ వైద్యశాలలు ఉన్నాయన్నారు. ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గం వున్న ప్రకాశం జిల్లాలో 3,003 చిన్న, మధ్యతరహా, పెద్ద కర్మాగారాలలో 86,000 మంది ఉద్యోగ, కార్మికులు పనిచేస్తున్నారన్నారు. జిల్లా కేంద్రం ఒంగోలులో ఈఎస్ఐ హాస్పిటల్ లేకపోవటంతో ప్రైవేట్ వైద్యశాలల్లో చికిత్సలకు ఖర్చు భరించలేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీంతో ప్రజా ప్రతినిధులు, ఉద్యోగ, కార్మికులు, కార్మిక సంఘాలు సంవత్సరాల తరబడి ఒంగోలులో ఈఎస్ఐ హాస్పిటల్ స్థాపించాలని కోరుతున్నారన్నారు. జిల్లా అధిక విస్తీర్ణం, ఎక్కువ కర్మాగారాలు, కార్మికులు, వారి కుటుంబాలను దృష్టిలో పెట్టుకొని జిల్లా కేంద్రమైన ఒంగోలులో ఈఎస్ఐ హాస్పిటల్ స్థాపించాలని ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి కోరారు.




చలో పార్లమెంట్ కార్యక్రమానికి తరలిన నాయకులు

## భగత్‌సింగ్‌కు నివాళి

**ప్రజాశక్తి-ఒంగోలు సిటీ**

భగత్‌సింగ్ స్ఫూర్తితో ఉద్యమాలు నిర్మించాలని ఏఐఆర్‌టిడబ్ల్యూఎఫ్ ప్రతినబూనింది. రవాణా రంగం ప్రైవేటు కానివ్వబోమని చలో పార్లమెంట్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం నాడు జి.టి.లో ప్రయాణిస్తున్న రవాణా రంగ కార్యకర్తలు భగత్ సింగ్ వర్ధంతిని వారు ప్రయాణిస్తున్న ట్రైన్ లోనే జరిపారు. కార్యక్రమానికి దాసరి మల్లికార్జునరావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో.సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు గంటెనపల్లి శ్రీనివాసులు,యం.అయ్యపరెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో బివి రావు, అంజయ్య, డికె రావు, వెంకటేశ్వరరావు, హరిబాబు, విజయకుమార్, కొండారెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కె.శ్రీనివాసరావు

## 12వ పిఆర్‌సి కమిషన్‌ను నియమించాలి

- పదోన్నతుల సీనియారిటీ జాబితాల్లో తప్పులు సవరించాలి
- విద్యా రంగ సమస్యలు పరిష్కారంపై పోరుబాట
- యుటిఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.శ్రీనివాసరావు డిమాండ్

**ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్**

రాష్ట్ర ప్రభుత్వం 12వ పే రివిజన్ కమిషన్‌ను నియమించాలని, మధ్యంతర భృతి ఇవ్వాలని యుటిఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కొమ్మోజు శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. విద్యా రంగ సమస్యలు, ఆర్థిక బకాయిల సమస్యలపై యుటిఎఫ్ ఆధ్వర్యంలో పోరుబాట చేపడుతున్నట్లు తెలిపారు. ఒంగోలు యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో ఆదివారం ఆఫీస్ బేరర్ల సమావేశం ఆదివారం జరిగింది. సమావేశానికి జిల్లా అధ్యక్షులు షేక్ అబ్దుల్ హై అధ్యక్షత వహించారు. ప్రధాన కార్యదర్శి డి. వీరాంజనేయులు కార్యకలాపాల నివేదికను ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్యా రంగంలో జీవో నెంబర్ 117 తీసుకొచ్చి పాఠశాలల కుదింపుకు చేసిన ప్రయత్నంతో ఉపాధ్యాయులు ఆందోళన చెందారన్నారు. రాష్ట్రంలో 3, 4, 5 తరగతులు విలీనం చేయవద్దని తెలిపారు. ప్రతి పంచాయతీకి విలీనంతో సంబంధం లేకుండా ఆదర్శ ప్రాథమిక పాఠశాల ఏర్పాటు చేయాలన్నారు. యుపి స్కూళ్ళను కొనసాగించాలని, హైస్కూలులో తెలుగు మీడియం కొనసాగించాలన్నారు. విద్యా రంగ, ఆర్థిక సమస్యల పరిష్కారానికి రాష్ట్ర యుటిఎఫ్ దశల వారీ సదస్సులు నిర్వహిస్తుందన్నారు. ఏప్రిల్ 5వ తేదీన తిరుపతిలో జరిగే సదస్సును జయప్రదం చేయాలని యుటిఎఫ్ జిల్లా కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. యుటిఎఫ్ ప్రకాశం జిల్లా శాఖ ఇటీవల నిర్వహించిన బాలోత్సవం జయప్రదం చేసినందుకు, రామిరెడ్డి మెడికల్ క్యాంప్‌ను విజయవంతంగా నిర్వహిస్తున్నందుకు అభినందనలు తెలియజేశారు. సమావేశంలో రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు ఓవి వీరారెడ్డి, జిల్లా గౌరవాధ్యక్షులు ఎస్ రవి, జిల్లా సహాధ్యక్షురాలు జి.ఉమామహేశ్వరి, ఐవి రామిరెడ్డి, కోశాధికారి యన్.చిన్నస్వామి, జిల్లా కార్యదర్శులు పాల్గొన్నారు.

## యువత ఉద్యోగాలు పొందాలి: కలెక్టర్

**ప్రజాశక్తి-బాపట్ల జిల్లా**

అగ్ని వీర్ ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ ద్వారా నిరుద్యోగ యువత ఉద్యోగాలు పొందాలని కలెక్టర్ జె.వెంకటమురళి ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. భారత రక్షణ శాఖ వివిధ దళాల రిక్రూట్‌మెంట్లో విప్లవాత్మకమైన సంస్కరణలకు శ్రీకారం చుడుతూ, నూతనంగా ప్రవేశ పెట్టిన అగ్ని పథకంలో భాగంగా ఆర్మీలో ఉద్యోగాల ప్రకటన జారీ అయిందని కలెక్టర్ తెలిపారు. అగ్ని జనరల్ డ్యూటీ, అగ్ని వీర్ టెక్నికల్, అగ్నివీర్ ఆఫీస్ అసిస్టెంట్, స్టోర్ కీపర్, టెక్నికల్ అగ్ని వీర్ ట్రేడ్స్మెన్ విభాగాలలో ఉద్యోగ నియామకాలు జరుగుతాయని ఆయన అన్నారు. అర్హులైన యువత నుండి ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఈ ఉద్యోగ నియామకాలకు రాత పరీక్షను ఆన్లైన్ ద్వారా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఐటిఐ , డిప్లమా చేసిన వారు అగ్ని టెక్నికల్ విభాగానికి అర్హులు అని అన్నారు. జిల్లాలోని ఆసక్తి గల యువకులు ఏప్రిల్ 10వ తేదీ లోపు వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సిందిగా కలెక్టర్ తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకొని యువత తమ భవితకు మార్గం సులభం చేసుకోవాల్సిందిగా కోరారు.